స్థాపితము 1926 రిజిష్టర్ నెం.-92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 158 * హైదరాబాద్ 15—6—1963 శనివారము * 4 పేజీలు 7 నయాపైసలు

దక్షిణ వియత్‌నామ్‌లో బౌద్ధమతస్తులకు న్యాయానికై అభ్యర్థన

ఫ్నాంపెన్, జూన్ 14

దక్షిణ వియత్‌నామ్‌లో బౌద్ధమతస్తులపై జరుగుతున్న అన్యాయాల తొలగింపునకు తమ సుహృద్భావాన్ని వినియోగించ వలసినదిగా కాంబోడియా అధినేత నోరోడామ్ సిహనౌకు ఇండియా, యూనైటెడ్ స్టేట్సు, బ్రిటన్, ఫ్రాన్సు అధిపతుల సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంటుకు లేఖల వ్రాశారు. ప్రిన్సుసిహానౌక్ వీరందరికి వేర్వేరు లేఖల వ్రాసినా అందలి అంశము బౌద్ధమతస్తులకు దక్షిణ వియత్‌నామ్‌లో జరిగే అన్యాయాన్ని నిరోధించాలనే కోరారు.

ఇండియా - కైరోలుకలసి జెట్ విమానాల ఉత్పత్తి

కైరో, జూన్ 14

జెట్ విమానాల కలసి ఉత్పత్తి చేసే విషయమై భారత సైనిక ప్రతినిధి వర్గము ఇక్కడ సంప్రదింపుల పూర్తి చేసుకొని ఢిల్లీకి బయలుదేరినదని అధికార వార్తాపత్రిక అల్ అహ్రాం నేడు ప్రకటించింది. భారత సైనిక ప్రతినిధివర్గము అందచేసిన పథకాన్ని అనుసరించి ఇండియాలో సైటర్లు నిర్మింపబడుతవి. కైరో ఫ్యాక్టరీలలో జెట్ ప్రొపల్షన్ మరియు అవసర యంత్ర సామగ్రి ప్రతినిధివర్గము తిరిగి కొంత కాలానికి కైరోకు రాగలదు.

అస్సాం-త్రిపురాలలో 5 లక్షల పాకిస్తానీల నివాసం



అమెరికన్ సి-119 రవాణా విమానం దృశ్యం. "ఫ్లయింగ్ బాక్స్‌కార్" అని వ్యవహరింపబడే ఈ విమానాలు 24ను 24ను భారతదేశానికి యునైటెడ్ స్టేట్సు జూన్ మాసాంతంలోగా సరఫరా చేస్తున్నది.

పైగా భారతీయ ముస్లింలు వెళ్లగొట్ట బడుతున్నారని దుష్ప్రచారం

వాస్తవ పరిస్థితుల వివరిస్తూ ప్రభుత్వ ఖండన

న్యూఢిల్లీ, జూన్ 14

అస్సాం, త్రిపురాల నుండి భారతీయ ముస్లిమ్‌లు వెళ్ళగొట్టబడుతున్నారని పాకిస్తాన్ పత్రికలలో కొనసాగుతున్న ప్రచారము కేవలము కల్పనఅని అసత్యమైనదని అధికారికముగా నేడు ఖండించ బడినది.

ముస్లిములు వెళ్ళగొట్టబడుతున్నారనే ఈపత్రికల ప్రచారానికి తోడు పాకిస్తాన్ నాయకులు అధికారులు వంతపాట పాడుతూ భారత దేశము పట్ల చెడు భావాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఈ అధికార ప్రతినిధి వర్గించారు.

1952లో పాస్‌పోర్టు మరియువిసా పద్ధతి ప్రవేశ పెట్టబడినప్పటినుండి తూర్పు పాకిస్తాను నుండి అస్సాంకు అక్రమముగా 5లక్షలమంది వలస వచ్చారు. ఇప్పటికి అస్సాంలో నివసిస్తున్న ఇట్టి ముస్లిముల సంఖ్యకనీసము 3.5 లక్షలయినా ఉంటుంది. త్రిపురాలో అక్రమముగా ఉంటున్న పాకిస్తానీ ముస్లిముల సంఖ్య 50వేలకు పైగా ఉంటుంది. ఈ ప్రాంతాలలో జీవన పరిస్థితులు బాగున్నందున ఇచ్చటనేవారు ఉండి పోవడానికి ప్రయత్నించి అక్రమముగా చాలా భూముల ఆక్రమించుకొని సేద్యము చేసుకొంటున్నారు.

1960 నుండి ఈ సరిహద్దు రాష్ట్రాలలో పాకిస్తానీ ముస్లింల అక్రమ ప్రవేశంవల్ల పరిపాలనపై ఒత్తిడి పెరుగుతున్నది. వీరు ప్రభుత్వ భూములను అడవులను ఆక్రమంగా ఆక్రమించుకొని స్వంతం చేసుకోవడాన్ని నిరోధించడానికి ప్రభుత్వం తగుచర్యలతీసుకుంటున్నది. ఈ పాకిస్తానీ ముస్లింలు గిరిజనులు నివసించే రిజర్వు ప్రాంతాలు అడవులలోని భూముల గూడా ఆక్రమించుకొని ఆ ప్రాంతాలలో అశాంతికి కారణమవుతున్నారు.

1962లో త్రిపురా ప్రభుత్వం ఇట్టి అక్రమఆక్రమణలతొలగించడానికికొని చర్యల తీసుకున్నది. త్రిపురానుండి పాకిస్తానీ ముస్లింల వెళ్ళగొట్టడాన్ని కొంతకాలంపాటు ఆపివేసినది. అస్సాంలోఇట్టిచర్య తీసుకొనబడలేదు. 1963 జనవరి, మార్చి 31లల్లో అస్సాం ప్రభుత్వం ఇట్టి పాకిస్తానీల వెళ్ళిపోవలసినదిగా 3887 మందికి నోటీసు ఇచ్చింది.

త్వరలో సిక్కింకు క్రొత్త దివాను

న్యూఢిల్లీ, జూన్ 14

సిక్కింకు త్వరలో క్రొత్త భారతీయ దివాను నియమింపబడుతాడని సిక్కిం మహారాజా నేటి సాయంత్రం తెలిపారు. తాము ఈ పదవికై ఒకరిని భారత ప్రభుత్వానికి సిఫారసు చేశామన్నారు. ప్రస్తుత దివాను బాలేశ్వర ప్రసాద్ పదవీకాలం వచ్చే నెలలో ముగుస్తుంది. ఐనా వీరిని ఆగస్టుఆఖరు వరకు ఉండమని సిక్కిం మహారాజా కోరారు.

టిబెట్‌లో ఐదులక్షలచైనా సైన్యం మోహరించవచ్చున్న. అంచనా సరైనదేనని ఒక పత్రికా ప్రతినిధి వేసిన ప్రశ్నకు సిక్కిం మహారాజా సమాధానమిచ్చారు. సిక్కిం సరిహద్దు వెంట సైన్యాలు అధికముగా కేంద్రీకరింపబడలేదన్నారు.

పంజాబ్‌లో మాధ్యమిక స్థాయి వరకు ఉచిత విద్య

పై తరగతులకు గూడా తక్కువ ఆదాయం కలవారికి సౌకర్యాలు

సింలా, జూన్ 14

ఎనిమిదవ తరగతివరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత విద్యను ఇవ్వడానికి పంజాబ్ ప్రభుత్వం నిర్ణయించింది.

పంజాబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. ఎస్. కాహ్లాన్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మెట్రిక్ మరియు ఆపై తరగతుల విద్య వెనుకబడిన వర్గాల విద్యార్థులకు సాలుసరి ఆదాయం వెయ్యి రూపాయలకై నా తక్కువ ఉన్నవారి పిల్లలకు ఇవ్వబడుతుందని స్పష్టం చేశారు.

సాలుసరి ఆదాయం రు. 8 వందలకన్నా తక్కువఉన్న హరిజనులకు మెట్రిక్ ఆ తర్వాత విద్య ఉచితంగా ఇవ్వబడుతుంది. రు. 18 వందలనుండి రు. 3 వేలలోపు సాలీనా ఆదాయం ఉన్నవారి పిల్లలలో బాలురకైతే సగం ఫీజు వసూలు చేయబడుతుంది. బాలికలకైతే ఫీజు తీసుకోబడదు. రు. 3 వేల మించిన సాలుసరి ఆదాయం కలవారి పిల్లలకు బాలురకైతే పూర్తి ఫీజు బాలికలకైతే సగం ఫీజు ఉంటుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరించారు.

రక్షణ శాఖల్లో పనిచేసే వారి పిల్లలకు ఆర్థికపరిస్థితి ముగిసేవరకు ఎట్టి ఫీజు ఉండబోదని తెలిపారు వీరు.

శ్రీ దేవప్రసాద్ ఘోష్ జనసంఘ తాత్కాలిక అధ్యక్షుడుగా ఎన్నిక

అలహాబాదు, జూన్ 14

భారతీయ జనసంఘ కార్యవర్గము ఇక్కడ నిన్న సమావేశమై తాత్కాలిక అధ్యక్షుడుగా శ్రీ దేవప్రసాద్ ఘోష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది.

గతమాసంలో కాన్పూరువద్ద జనసంఘ అధ్యక్షుడు డా॥ రఘువీర్ కార్యప్రసంగములో మరణించినందున యీ ఎన్నిక అవసరమైంది.

శ్రీ దేవప్రసాదఘోష్ పశ్చిమ బెంగాలుకు చెందిన ప్రముఖ విద్యావేత్త 1954నుండి 60 వరకు 4 సంవత్సరాలు ఆయన వరుసగా జనసంఘ అధ్యక్షులుగా ఉన్నారు. ఆయన పశ్చిమ బెంగాల్ జనసంఘ యూనిట్ అధ్యక్షుడు కూడా.

డా॥ రఘువీర మృతికి విచారము వ్యక్తపరుస్తూ కార్యవర్గం మౌనాంజలి సమర్పించింది.

మరింత ఆరోగ్యంగా ఉత్సాహముగా ఉన్నాను

అనారోగ్య కారణాలపై మంత్రి పదవిని వదలుకోదలిచిన మాటేలేదని డా॥ గోపాల రెడ్డి

విజయవాడ, జూన్ 14

అనారోగ్య కారణాల వల్ల తనను కేంద్ర సమాచార మంత్రి పదవి నుండి వైదొలగించవలసిందిగా తాను ప్రధాని శ్రీ నెహ్రూను కోరినట్లు ఇటీవల ఢిల్లీ నుండి వెల్వడిన వార్త పట్ల డా॥ బి. గోపాలరెడ్డి ఆశ్చర్యము వెల్లడించారు.

శ్రీ గోపాలరెడ్డి నేటి ఉదయము తణుకులో ఒక సమావేశంలో పాల్గొనే నిమిత్తము విజయవాడమీదుగా రైలులో వెళ్లారు. స్టేషన్‌లో విలేఖరులా యనను కలిసి ఆరోగ్య పరిస్థితినిగురించి ప్రశ్నించగా "నా ఆరోగ్యం ఇదివరకెప్పటి కన్న బాగానేఉంది" అన్నారు.

డా॥ గోపాలరెడ్డి ఆరోగ్యంగానే కనిపించారు, ఉత్సాహంగా ఉన్నారు. ఇటీవల తాను చాలా ఉత్సాహకరమైన ఆఫ్‌గనిస్థాన్ పర్యటనకు వెళ్ళి వచ్చినప్పటి నుండి మరింత ఆరోగ్యముగా ఉన్నానని డా॥ గోపాల రెడ్డి ప్రస్తావించారు.

తాను జూన్ 10న జరిగిన మంత్రిమండలి సమావేశానికి హాజరుకాలేదని ఢిల్లీ వార్తలో ఉన్న అంశాన్ని పేర్కొని ఆయన "నేను వేలమైళ్ళ దూరాన దక్షిణాదిన పర్యటనలో వుంటే మంత్రి మండలి సమావేశానికి ఎలా హాజరుకాగలుగుతాను?" అన్నారు.

డా॥ గోపాల రెడ్డి నేటి రాత్రి తణుకు నుండి వచ్చి కడపకు వెళ్తారు. రేపక్కడ ఆయన 20 కిలో వాట్ల రిలేటాన్స్ మిటర్ ప్రారంభోత్సవ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఉపఎన్నికలలో కాంగ్రెస్ పరాజయాలు

చర్చించడానికి ఎ.ఐ.సి.సి. సమావేశానికై అభ్యర్థన

న్యూఢిల్లీ, జూన్ 14

ఇటీవల ఉపఎన్నికలలో కాంగ్రెస్‌కు కలిగిన పరాజయాలగూర్చి చర్చించడానికి ఎ.ఐ.సి.సి. సమావేశాన్ని ఏర్పాటుచేయమని, 50 మంది కన్నా ఎక్కువమంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు అధ్యక్షులు శ్రీ సంజీవయ్యను వ్రాతమూలకముగా కోరారు. ఈవిధముగా ఎ.ఐ.సి.సి. సమావేశాన్ని జరపాలన్న వారిలో కొందరు రాష్ట్ర మంత్రులు కూడా ఉన్నారు.

వీరు తమసమష్టి అభ్యర్థనలో ఈ పరాజయాల దర్యాప్తుకు పదకొండు గురుసభ్యులతో ఒకకమిటీని వేయాలని ఈ కమిటీ ఎ.ఐ.సి.సి. వచ్చేసమావేశం వరకు తమనివేదికను అందజేయాలని కోరారు.

మెంజీస్, మాక్మిలన్ చర్చలు

కెనెడీ పీర్సన్‌లతో కూడా సమాలోచనలకు ఆస్ట్రేలియా ప్రధాని తలంపు

కలకత్తా, జూన్ 14

ఆస్ట్రేలియా ప్రధాని సర్ రాబర్ట్ మెంజీస్ గతరాత్రి డండంవిమానాశ్రయము ద్వారా లండన్ వెళ్ళాడు.

లండన్‌లో రాబర్టు మెంజీస్ ఐరోపా ఉమ్మడిమార్కెటులో బ్రిటన్ చేరడానికి జరిపిన ప్రయత్నాలు వైఫల్యపు పరిణామ సమస్యల్ని గురించి బ్రిటిష్‌ప్రధాని మాక్మిలన్‌తో చర్చిస్తాడని మెంజీస్ ప్రెస్‌సెక్రటరీ విలేఖరులకు తెలిపాడు.

అంతర్జాతీయవ్యవహారాలు, ఆగ్నేయాశియా సమస్యలు కూడా ఉభయ ప్రధానులు చర్చిస్తారట.

రాబర్టు మెంజీస్ తిరిగి ఆస్ట్రేలియాకు పోయేప్పుడు అమెరికాలో అధ్యక్షుడు కెనెడీని, కెనెడాలో ప్రధాని పెర్సన్ పీర్సన్‌ను కూడా కలుస్తాడని తెలుపబడుతున్నది.

గోవాలో ప్రాథమిక ఉపాధ్యాయులు

తొలగింపు ఉత్తర్వుల ఉపసంహరణ

పాంజిం, జూన్ 14

గోవాలోని కొంకణి భాషా పాఠశాలల్లో పనిచేస్తున్న 1200 మంది ప్రాథమిక ఉపాధ్యాయుల్ని ఉద్యోగాల్లో కొనసాగించడానికి గోవా ప్రభుత్వం నిర్ణయించింది.

గోవాలో విద్యారంగం పునర్నిర్మాణాన్ని గురించి యీ కమిటి సిఫార్సులో తెలుపబడిన పరీక్షల్లో ప్యాసుకాని వారిని ఉద్యోగాల నుండి తొలగిస్తూ ఇటీవల నోటీసు లివ్వబడ్డాయి. ఈ ఉత్తర్వులపై ఆందోళన ప్రారంభమైంది. నిన్న పాంజిలోని సెక్రెటేరియట్‌వద్ద 300 మంది టీచర్లు ప్రదర్శనాచారం పడ్డారు.

ఇంటి పన్ను సర్‌ఛార్జి బకాయి వసూళ్లరద్దు

కార్పొరేషన్ ఆలోచిస్తుందని కమీషనర్ హామీ

హైదరాబాద్, జూన్ 14

జంటనగరాల గృహయజమానుల సంఘం ప్రతినిధివర్గం బుధవారంనాడు కార్పొరేషన్ కార్యాలయములో మున్సిపల్ కమీషనర్‌ను కలిసి సర్‌ఛార్జి ఐదేళ్ళ క్రిందటి నుండి వసూలు చేయడానికి నిర్ణయించబడినందుకుఏర్పడిన కష్టనిష్ఠురాల్ని వివరించారు.

కమీషనర్ గృహయజమానులసంఘ ప్రతినిధివర్గవాదనను వినిఈవిషయంతీర్థి పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. గృహయజమానులకు సర్‌ఛార్జిచెల్లించేందుకు తగు గడువు ఇవ్వబడుతుందనీ అసలు 1958 నుండి 1962 వరకు సర్‌ఛార్జి రద్దు విషయం సానుభూతితో ఆలోచించబడగలదనీ కమీషనరు చెప్పారు.

కమీషనరును కలిసిన గృహయజమానుల సంఘ ప్రతినిధివర్గములోని వారు వీరు:

అధ్యక్షుడు శ్రీ నరసింహయ్యంగార్, ఉపాధ్యక్షుడగు శ్రీ బెల్లె జగదీశ్వరయ్య, కార్యదర్శి శ్రీ సురేంద్ర మల్ లూనియా, సంయుక్త కార్యదర్శి శ్రీ బదరీనారాయణరతి, కోశాధికారి శ్రీ జాలూరి వీరేశలింగం, కార్యవర్గ సభ్యులు శ్రీ హరిదాస్.

రైల్వేలలో సహకార కాంటీన్లు

న్యూఢిల్లీ, జూన్ 14

రైల్వేలు, తంతితపాలా శాఖల అజమాయిషీ క్రిందగల సహకార సంఘాల నిర్వహణపై సమీక్ష జరిపే నిమిత్తము కేంద్రసమాజాభివృద్ధి, సహకార వ్యవహారాల మంత్రిత్వ శాఖ నియమించిన పరిశీలనబృందం కంట్రాక్టర్లు నిర్వహిస్తున్న కాంటీన్లతో సహా అన్నిరకాల కాంటీన్లను సహకార సంఘాలుగా మార్చాలని సిఫార్సు చేసింది. వచ్చే మూడుసంవత్సరాలలో ఈ కాంటీన్లను సహకార పద్ధతులపై ఏర్పాటు చెయ్యడానికిగాను ఈ పరిశీలన బృందం ఒక దళలవారీ కార్యక్రమాన్ని సిఫార్సుచేసింది.

తాజాగా అందిన సంఖ్యా వివరాలను బట్టి రైల్వేలలో సుమారు 230 కాంటీనులు నిర్వహింపబడుతున్నాయని తెలుస్తున్నది. వీటిలో 12 కాంటీనులు రైల్వేశాఖ ద్వారా నిర్వహించబడుతున్నవి. 40 వాడకము దారుల సహకారసంఘాలు నిర్వహిస్తున్నవి. 160 కాంటీనులు రైల్వేసిబ్బందితో కూడిన కాంటీన్ సంఘాలు నిర్వహిస్తున్నవి. మిగతా 9 కాంటీనులు కంట్రాక్టర్లు నిర్వహిస్తున్నవి. ప్రస్తుత విధానానికి అనుగుణముగా మామూలు వాడకము దారుల సరుకులతో వ్యాపారంచెయ్యడానికి ఈ కాంటీన్లకు ప్రోత్సాహము కల్పించదుతోంది.

రైల్వేపరిపాలనశాఖ ఈకాంటీన్లకు అవసరమయ్యే ఫర్నిచరు, పాత్రసామగ్రులు ఇస్తుంది. ఇంతేకాక ఈ కాంటీనులు ఏర్పాటుచేసుకోడానికి వసతి, ఉచితంగా విద్యుచ్ఛక్తి, నీటి సౌకర్యాలు కల్పించబడుతున్నాయి. నిర్వహణ మూలధనం నిమిత్తము వీటికి అప్పులు గూడా మంజూరు చేస్తున్నారు.

అలియాబాదులోని నీలకంఠ

కళానికేతనం ఆధ్వర్యాన యీ నెల 16వ తేదీ రాత్రి 7 గంటలకు రెడ్డి జనసంఘ భవనములో జరిగే వివేకానంద శతతమజయంత్యుత్సవసభలో డా॥ దివాకర్ల వేంకటావధాని, శ్రీ శ్రీనివాసశర్మ, శ్రీ లక్ష్మణమూర్తి, శ్రీ గురునాథ్ ప్రసాద్ సిన్హా గారలు ఉపన్యసిస్తారు. శ్రీ దేవేంద్రపురి గోస్వామి అధ్యక్షత వహిస్తారు.

రాయిటర్స్ విందుకు ఎలిజబెత్ రాణి రాక

లండన్, జూన్ 14

అంతర్జాతీయ పత్రికా రచనారంగానికిచెందిన దాదాపు వందమంది ప్రముఖులకు రాయిటర్స్ సంస్థ వారిచ్చిన విందుకు గత రాత్రి ఎలిజబెత్ రాణి, ఎడింబరో ప్రభువు విచ్చేశారు. ఛార్టర్ హౌస్‌లో ఈ విందు జరిగింది. రాయిటర్స్ సంస్థ యజమానులు, ట్రస్టీలు డైరెక్టర్ల వార్షిక సమావేశం సందర్భంగా ఈ విందు ఇవ్వబడింది.

విందు ఇవ్వబడిన భవనములో ఏర్పాటు చేయబడిన తాత్కాలిక కార్యాలయం నుండి వార్త వ్రాయబడి ఎడిట్ చేయబడి టెలిప్రింటర్ మీద ప్రసారం కావడాన్ని ఎడింబరో ప్రభువు తిలకించాడు. ఈ వార్త ఛార్టర్ హౌస్ నుండి నేరుగా ప్రపంచ కేంద్రాలన్నింటికీ చేరింది. కొద్ది క్షణాల్లోనే విదేశాల్లోని రాయిటర్ కేంద్రాల నుండి శుభాకాంక్షలు కూడా టెలిప్రింటరు మీద అందాయి.

"నా ముందు కార్యక్రమం ఢిల్లీ పెద్దలకే వదిలాను"

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ప్రస్తావన

హైదరాబాదు, జూన్ 14

నూతన కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికలు డిసెంబరులో జరుగనున్నందున ఇక ముందు మీ కార్యక్రమం ఏమి నిర్ణయించుకున్నారని నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను విలేఖరులు ప్రశ్నించగా "ఆ విషయం ఢిల్లీలోని పెద్దలకే వదిలాను" అని జవాబిచ్చారు.

రాష్ట్ర శాసనసభా కాంగ్రెసు పార్టీ నాయకుని ఎన్నికల సమయంలో కూడా తానుఢిల్లీ పెద్దల నిర్ణయాన్నే పాటించానని శ్రీసంజీవయ్య ప్రస్తావించారు. అలాగే ఇప్పుడు తనముందు కార్యక్రమం కూడా ఢిల్లీ పెద్దలకే వదిలానుఅని ఆయనఅన్నారు.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం కాంగ్రెసు నూతనాధ్యక్ష ఎన్నిక డిసెంబర్‌లో జరుగనున్నది.

రక్షణనిధికి విరాళాలివ్వవద్దని అదివారాలందు పనిచేయవద్దనీ శ్రీ డాంగే వర్కర్లను కోరుతున్న విషయం ప్రస్తావించబడగా శ్రీ సంజీవయ్య చైనా యుద్ధ విరమణ వాతావరణం ఆధారంగా లాభర్యాగా ఉండతగదన్నారు. మనం ఎల్లవేళలా అప్రమత్తులమై ఉండవలసిందేనన్నారు. అదనంగా పని చేయడం ఇక అక్కరలేదని భావిస్తున్న శ్రీ డాంగేతో తానేకీభవించజాలననీ దేశాన్ని ఆర్థికంగా ఇతరత్రా పటిష్ఠం చేయడానికి రాత్రింబగళ్లు పనిచేయవలసినదేననీ శ్రీ సంజీవయ్య అన్నారు.

రక్షణనిధికి విరాళాలివ్వడం, అదనపు పని గంటలు పనిచేయడం స్వచ్ఛందంగా జరిగే పని. అది కూడదని ఒకరు చెప్పడం దురదృష్టకరం అని శ్రీ సంజీవయ్య అన్నారు.

ప్రభుత్వానికిఎదురుతిరిగిన పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ చైర్‌మెన్

హైదరాబాద్, జూన్ 14

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ చైర్‌మెన్ పి. బాసిరెడ్డిని ప్రభుత్వం రాజీనామా ఇవ్వమని కోరగా అతను నిరాకరించారు.

పత్రికా ప్రతినిధులతో శ్రీ రెడ్డి మాట్లాడుతూ 1960 డిసెంబరులో తాము ఈ కార్పొరేషన్ చైర్‌మెన్‌గా నియమితులమయ్యామని నియామకపు ఉత్తర్వులో తమ ఉద్యోగకాల పరిమితి ఏమీ ఉదహరింపబడలేదని చెప్పారు. కార్పొరేషన్ నియమావళిలో చైర్‌మెన్ నియామక సమయంలో పదవీకాలాన్ని నిర్ణయించేనిబంధన మాత్రం కొంతకాలం కితం కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డును ప్రభుత్వం పునర్ నిర్మాంపదలుస్తున్నదని అనుటవల్ల చైర్‌మెన్ పదవికి రాజీనామా ఇవ్వవలసినదిగా శ్రీ బాసిరెడ్డికి ప్రభుత్వంనుండి లేఖ అందింది. ఈ కోర్కెకు సమంజసంగా లేదని అనుటవల్ల తాము రాజీనామా ఇవ్వబోమని వీరు తెలిపారు.

1963 జూన్ 5వ తేదీగల జి. ఓ. ప్రతి జూన్ 7వ తేదీన తమకు పంపబడినదని అందు చైర్‌మెన్ ఉద్యోగ పరిమితి రెండున్నరశ్శ సంవత్సరాలుగా నిర్ణయింపబడి అది 1963 జూన్ 11వ తేదీన పూర్తి అవుతున్నటుల తెలుపబడినదని శ్రీ బాసిరెడ్డి పత్రికా ప్రతినిధులకు తెలిపారు. కాని వీరుముందు లేఖనుగాని తర్వాత వచ్చిన జి. ఓ. ప్రతినిగాని ఆమోదించలేదు. తాము ఇంకా చైర్‌మెన్‌గానే ఉన్నామని బోర్డు మీటింగ్‌ను జూన్ 15 తేదీన జరుపమని మేనేజింగ్ డైరెక్టరుకు లేఖ వ్రాశామన్నారు.

ఈ ఏటి మాన్సూన్ వర్షాలు

యథారీతిగానే వుండగలవని సూచన

న్యూఢిల్లీ, జూన్ 14

ఈ ఏడు జూన్-సెప్టెంబరు మధ్య కాలంలో భారతదేశ వాయవ్య ప్రాంతములోను, ద్వీపకల్ప భాగంలోను మాన్సూన్ వర్షాలు ఎప్పుడు వుండేట్లుగానే వుండగలవని వాతావరణశాఖ సూచించింది.

భారతదేశపు వాయవ్య భాగంలో జమ్ము కాశ్మీరు, ఉత్తరప్రదేశ్ పశ్చిమ భాగం, పంజాబ్ (ఇండియా), హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్ చేరివుంటాయి. ద్వీపకల్ప భాగములో మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మైసూరు ఉత్తర భాగంలో మరి లోపలిప్రాంతం, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం మైసూర్ తీర ప్రాంతము (దక్షిణ కనరా కాకుండా) చేరివుంటాయి.

ప్రపంచంలో కొన్ని భాగాలలో యిదివరకున్న వాతావరణ పరిస్థితులను, మాన్సూన్ వర్షస్థితినీ, ఈ రెంటిని సమన్వయపరచుకుంటూ పరిశీలించిన మీదట ఈ సూచన చేయడమైంది.

కత్తి లేనట్టిది

ఆవకాయకు నమ్మకమైన

కారప్పొడి

ఒక పర్యాయం వాడి చూడండి

మేఘ్‌జీ జీవరాజ్ షా

(SABA) బేగంబజార్ ఫోన్: 43024 హైదరాబాద్

"ప్రేమా పిచ్చీ ఒకటే నువ్వూ నేనూ వేరే"

—ఇంతకాలానికి శ్రీమతి భానుమతి తన లోగడ పాత్రలను మించి గొప్పగా నటించి రాలు గరగించు గాంధర్వగానం చేసిన చిత్రం—

అనురాగం

(చివర పేజీ చూడండి)

బ్రిటిష్ మంత్రి మండలిలో చీలికలపై ఊహా గానాలు

లండన్, జూన్ 14

ఈ మధ్య రాజీనామా ఇచ్చిన బ్రిటిష్ మంత్రి ప్రొఫ్యుమోవ్యవహారం బ్రిటిష్ ప్రభుత్వంలో కలతలు పెరిగి బ్రిటిష్ ప్రధానిగా మాక్మిలన్ ఉండగలుగుతాడా అన్న అనుమానం పెరుగుతున్నది. ఇప్పటివరకు ఆతను పరిస్థితుల అదుపులో ఉంచగలిగినా ముందు పరిణామాలపై పత్రికలలో ఊహాగానాలు బయలుదేరాయి. బ్రిటిష్ మంత్రిమండలినుండి నలుగురు నరుగురు రాజీనామా ఇస్తారని పత్రికలలో వెలువడిన పేర్లలో ఇద్దరు ఈ వార్తను ఖండించినా మరో ఇద్దరు అవునని లేకకాదని తమ రాజీనామా వార్తల ధ్రువపరచలేదు.

పాక్-చైనా సరిహద్దుల నిర్ధారణ

మురీలో ఉభయ బృందాల చర్చలు

రావల్పిండి, జూన్ 14

చైనా సర్వేయర్ల బృందము ఒకటి ప్రస్తుతం ఇక్కడికి వచ్చిఉంది. చైనాలోని సింకియాంగ్ రాష్ట్రం, పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్ ప్రాంతాల మధ్య సరిహద్దులను నిర్ధారించి మార్క్ చేయడానికి ఈ చైనా సర్వేయర్ల బృందము పాకిస్తాన్ సర్వేయర్లతో చర్చలు సలుపుతుంది.

7500 అడుగుల ఎత్తున ఉన్న పర్వతకేంద్రం మురీలో ఈ చర్చలు జరుగుతాయి.

పాకిస్తాన్ సర్వే కార్యాలయము మురీలో ఉంది.

అమ్మకం ప్రకటన

చాందా సర్కిల్ యొక్క అన్ని ఫారెస్టు డివిజనులు-సబ్ డివిజన్ యొక్క కోప్సును చాందాలోని డివిజన్ కార్యాలయములు మరియు సబ్ డివిజన్ ఫారెస్టు ఆఫీసు రాజూరాయందు టెండర్లు 19-6-68 వరకు తీసుకొని తెరువబడును.

సెంట్రల్ చాందా, సౌత్ చాందా, రాజూరా, ఈస్టుచాందా మరియు వెస్టుచాందాలలో వున్నట్టి స్టాండింగ్, ఫెల్టుకోప్సును చాందా వద్ద వెస్టు చాందా డివిజన్ ఆఫీసులో దిగువ క్రమం ప్రకారం 1968 జులై 22 నుండి 26 వరకు బహిరంగ వేలంలో అమ్మబడును.

1. సెంట్రల్ చాందా ఫారెస్టు డివిజన్.
2. సౌత్ చాందా ఫారెస్టుడివిజన్.
3. రాజూరా ఫారెస్టు సబ్-డివిజన్.
4. ఈస్టుచాందా ఫారెస్టు డివిజన్.
5. వెస్టుచాందా ఫారెస్టు డివిజన్.

పై వరుస క్రమంలో డివిజన్ వారిగా అమ్మకం వుండును. ఒక డివిజన్ అమ్మకం పూర్తయిన వెంటనే తరువాత డివిజన్ అమ్మకం జరువబడును.

ఉద్దేశంగల కొనుగోలుదార్లు అమ్మకం జహిర్‌నామా ఇతర వివరములకై సంబంధించిన డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ల సంప్రదించవలెను.

(సం) ఎస్. ఎమ్. కాల్‌బాగ్
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
సెంట్రల్ చాందా డివిజన్.

(సం) ఎ. జి. ఓక
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
సౌత్ చాందా డివిజన్.

(సం) ఎస్. పి. చాక్షి
సబ్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
రాజూరా, సబ్-డివిజన్; రాజూర

(సం) బి. డి. కొప్పికర్
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
ఈస్టుచాందా డివిజన్.

(సం) ఎమ్. ఎ. భద్‌భాదె
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
వెస్టు చాందా డివిజన్.

చాందా
తేది: 29-5-68.

నేడు, రేపు
ఉ॥ 11-30 గం॥
ప్రత్యేక ఆటలు:
సొంతవూరు
(తెలుగు)
తా: ఎస్.జానకి, ఎన్.టి.రామారావు,
రాజసులోచన.
ప్రభాత్- హైద్రాబాద్
ఫోన్: 34543.
(Bahar)

శోభకృత్ సం॥ జ్యేష్ఠ బ॥ అష్టమి
ప 1-26 పూ భా ఉ 8-35
సా వ 5-38 మొ: 7-9 వరకు
(శాలివాహన శకము: 25-3-1885)
15-6-1968 శని వారము

"యనఘ యధ్యాత్మ ముల రూపమును రసంబుఁజాలుపడ గంధ సంస్పర్శ శబ్దములును దదధిభూతంబు లధిదైవ తములు - సూర్య జల మహీ వాయుదిశలండ్రు శాస్త్ర విదులు."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
15 జూన్ 1968
శని వారము

ఉపాధ్యాయుల ఇక్కట్లు

—(o)—

ఇటీవల హైద్రాబాదు ఉపాధ్యాయుల సంఘపు ప్రతినిధులు మరియు హైద్రాబాదు ప్రయివేట్ పాఠశాలల సంఘపు ప్రతినిధులు విడివిడిగా విద్యాశాఖామాత్యులను, విద్యాశాఖ ఉన్నతాధికారులనుకలుసుకొని తమ కష్టాలను, సమస్యలను విన్నవించుట జరిగినది. హైద్రాబాదు ఉపాధ్యాయ సంఘపు ప్రతినిధులు రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టరుకు విశదీకరించిన సమస్యలు, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయుల సంఘపు ప్రతినిధి వర్గము విద్యాశాఖమంత్రికి నివేదించిన కష్టనిష్ఠురాలు యెవరు విన్నప్పటికిని సానుభూతిని తెలుపక మానరు. మరి విద్యాశాఖ వారికి ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుభూతి కలిగినదో లేదో, యీ సమస్యలను దూరముచేయడానికి యెట్టిచర్యలను తీసుకొనదలచినారో యేమో మనకు తెలియదు. హైద్రాబాదు ఉపాధ్యాయ సంఘము ప్రతినిధులు గాని లేక హైద్రాబాదు ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయుల ప్రతినిధులు గాని విద్యాశాఖవారిని కలిసి జీవనవ్యయము పెరిగిపోవుచున్నది గనుక జీతాలను యెక్కువ చేయమని డిమాండ్ చేయలేదు. ఉపాధ్యాయుల రెండు ప్రతినిధి వర్గాలు విద్యాశాఖమంత్రికి, విద్యాశాఖ జాయింటు డైరెక్టరుకు విన్నవించుకొనిన కోరికలు చాల స్వల్పమైనవి; చాల సమంజసమైనవి; యివి కేవలము కనీస కోర్కెలు మాత్రమే.

ప్రయివేటు పాఠశాలల పాలక "మహాశయులు" అవసరము కలిగి విద్యా సంవత్సర ప్రారంభములో అనగా జూలైలోనో, ఆగస్టులోనో ఉపాధ్యాయులనునియమించుట మరియు అవసరము తీరగానే అంటే మార్చి, ఏప్రిల్ మాసాలయందు యీ ఉపాధ్యాయులను ఉద్యోగాల నుండి తీసివేయుట జరుగుచున్నది. పాఠశాల పాలకులకు సంతృప్తి కలుగునట్లుగా ఒక సంవత్సరము పనిచేసినా ఉద్యోగానికి హామీలేదు. న్యాయానికి ఒక సంవత్సరము పూర్తిగా పని చేసిన వారికి ఒకనెలరోజులు జీతముతో పాటు సెలవు దొరకవలసియుండును; కాని మార్చిలోనో, ఏప్రిల్‌లోనో ఉద్యోగమునుండి తీసిపారవేయుటవలన ఉపాధ్యాయులకు యీ న్యాయమైన హక్కు లభ్యమగుట లేదు. విద్యా సంవత్సరము పూర్తిగా పాఠశాల సేవలో చెమటోడిసిన ఉపాధ్యాయుడు ఎండాకాలము సెలవులలో జీవన భృతి కొరకు మరొక మార్గము వెదుకుకొనవలసి వచ్చుచున్నది. ఇదిమిక్కిలి కఠినమైన, అవాంఛనీయమైన జీవన పరిస్థితి ఈ విధముగా యెన్ని సంవత్సరాలు పనిచేసినా ఉద్యోగానికి హామీ ఉండదు. ఆడిగేవారు లేకున్నచో యీ అనిశ్చిత ఉద్యోగ పరిస్థితి యెన్ని సంవత్సరాలవరకైనా కొనసాగగలదు. మనము కలలుగంటున్న శ్రేయోరాజ్యానికి యిట్టిదుర్భర పరిస్థితి మాయని మచ్చ వంటిది.

ప్రయివేటు రంగములోని పాఠశాలలలోనే గాక ప్రభుత్వ యాజమాన్యమున నడిచే పాఠశాలలయందు గూడ యిదే అన్యాయము అమలుజరుగుచున్న నిదర్శనాలు ఉన్నవి. జిల్లా పరిషత్తుల ఆధ్వర్యమున నిర్వహింపబడుచున్న పాఠశాలలయందు సైతము జూలైలో నియమించి, ఏప్రిల్‌లో తొలగించివేసే విధానము అమలు జరుగుచున్నది. జిల్లాపరిషత్తులు, విద్యాశాఖ డైరెక్టరు నియమించిన 1500 మంది ఉపాధ్యాయుల ఉద్యోగాలు స్థిరీకరింపబడలేదని క్రమబద్ధము చేయబడలేదని తెలియుచున్నది. చాలీచాలని జీతాలతో నికృష్ట జీవితాన్ని గడుపుతున్న ఉపాధ్యాయులకు యిటువంటి అనిశ్చిత పరిస్థితి మరింత బాధాకరము కాగలదు. వృథా ఖర్చును తగ్గించడానికి, పొదుపుచేయడానికి యిట్టి విధానమును అవలంబించవలసి వచ్చుచున్నదని ప్రభుత్వమువారు అనవచ్చును. కాని ఉపాధ్యాయులవిషయములోనే అత్యవసరపరిస్థితి, పొదుపు చర్యలు జ్ఞాపకమువచ్చుట శోచనీయము. మొదట తమ ఆధ్వర్యమున గల పాఠశాలలయందు ఉపాధ్యాయుల ఉద్యోగాలను స్థిరపరచి, ప్రయివేటు పాఠశాలలయందు పనిచేయుచున్న ఉపాధ్యాయుల ఉద్యోగాలను స్థిరపరచడానికి, పరిస్థితులను బాగుపరచడానికి ప్రభుత్వవిద్యాశాఖ తగు చర్యలను తీసుకొనగలదని విశ్వసించుచున్నాము.

బెర్లిన్‌లో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

ఫిల్ము శాఖ డాక్యుమెంటరీ చిత్రం

న్యూఢిల్లీ, జూన్ 14

1968 జూన్ 21వ తేదీ నుంచి జూలై 2వ తేదీవరకు బెర్లిన్‌లో జరిగే 13వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు రేడియో, సమాచార మంత్రిత్వశాఖకు చెందిన ఫిల్ము శాఖ హిమాలయాల సౌందర్యాన్ని చిత్రీకరిస్తూ తీసిన డాక్యుమెంటరీ చిత్రాన్ని కూడా పంపుతున్నారు.

ఈ ఈస్టమన్ వర్ణ చిత్రంలో హిమాలయ పర్వతాలలో హిమపాతం, మంచు దిబ్బల అపూర్వ సౌందర్యాన్నీ, ప్రకృతి రామణీయకతను చిత్రీకరించారు.

పశ్చిమ దిక్కున నంగా పర్బార్ నుంచి తూర్పునానంధా బర్వా వరకు వ్యాపించిఉన్న ఈ పర్వతాలలో 135 పైచిలుకు శిఖరాల ఎత్తు 20,000 అడుగులకు మించి ఉన్నది. వీటిలో నీలకంఠ్, నందకోట్, కాంచనగంగ, కైలాస పర్వతం ముఖ్యమైనవి.

ఇక్కడ పెద్ద పెద్ద మంచు దిబ్బలు ఎలా ఎర్పడతాయో కూడా ఇందులో చూపించారు. ఇచ్చటి హిమపాతం భారతదేశపు వర్షపాతాన్ని ప్రభావితం చేస్తుంది. ఇచ్చటి మందపుబ్బలు కరిగి ప్రవహించడం మూలముగానే కొండ వాగులు ఏర్పడ్డాయి. ఇవి గంగా, యమునా బ్రహ్మపుత్రి, కోసీ వంటి అనేక నదులకు జన్మస్థానాలు. ఈ ప్రాంతాల మనోహర దృశ్యాలను ఈ చిత్రంలో చూపించారు.

ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి ఫిల్ము శాఖ ఈ చిత్రాన్ని నిర్మించింది.

సమితికి బాకీపడ్డ దేశాల ఓటింగ్ హక్కు

సమితి ప్రతినిధులలో మూడింట రెండువంతుల మంది అభిప్రాయం పొందాలని రష్యా సూచన

న్యూఢిల్లీ, జూన్ 14

ఐక్యరాజ్య సమితి ఏ సభ్యదేశమైనా చెల్లించవలసి ఉన్న ధనం రెండేళ్లుగాని అంతకుమించిగాని బాకీ పడితే ఆ సభ్యదేశానికి సమితి సర్వప్రతినిధి సభలో ఓటింగ్ హక్కు రద్దయిపోతుందన్న వాదనను రష్యా తిరస్కరించింది.

ఈ విషయంపై ఐక్యరాజ్యసమితిలో మూడింట రెండు వంతుల మంది అనుకూలముగా అభిప్రాయాన్ని స్తేనే అమలుకావాలనీ లేకుంటే సభ్యుల అభిప్రాయానికి అనుకూలముగా నిర్ణయము తీసుకోవాలని రష్యా సూచించింది.

రష్యా తన అభిప్రాయాన్ని, సూచనను వివరిస్తూ సమితి సభ్యదేశాల ప్రతినిధులందరకూ లేఖలు కూడా వ్రాసింది.

బ్రిటన్‌నుండి నూనె శుద్ధి యంత్రం కొనుగోలుకు రష్యా నిర్ణయం

మాస్కో, జూన్ 14

బ్రిటన్ నుండి సంపూర్ణమైన నూనె శుద్ధియంత్రాన్ని క్రయం చేయడానికి రష్యా ఉద్యుక్తమగాఉన్నట్లు బ్రిటిష్ ప్రతిపక్షనాయకుడు సౌరాల్డు విల్సన్ నిన్న తెలిపాడు. రష్యా కొనదలచిన నూనె శుద్ధి యంత్రం ఖరీదు 108 మిలియన్ పౌండ్ల స్టెర్లింగ్‌కు పైగా ఉంటుంది.

హెరాల్డు విల్సన్ నిన్న రష్యావిదేశీవాణిజ్య వ్యవహారాల మంత్రి నికొలాయ్ పటాలిషీల్‌ను కలిసి చర్చలు జరిపిన అనంతరం పై విషయం వెల్లడించారు.

రష్యా ఈ యంత్రాన్నికొనడానికి బ్రిటన్‌కు రష్యానుండి నూనె సప్లయి చేయబడడానికి ఏమీ సంబంధంలేదట. నగదు చెల్లించే నూనె శుద్ధి యంత్రాలు కొంటారో లేక పరపతి ప్రాతిపదికన అవసరమో రష్యన్లు చెప్పలేదు.

బ్రిటన్ వ్యాపారం పడిపోకుండా నిలుపుపాలన్న ఉద్దేశంతో ఈ కొనుగోలు వ్యవహారం బ్రిటన్‌తో కుదుర్చుకోవాలని రష్యన్ నాయకులు భావించారని తెలుస్తున్నది.

క్షణాలలో ఖండాంతరాలకు వార్తలు

"రిలే" ఉపగ్రహం తోడ్పాటు

షికాగో, జూన్ 14

ఒక ఖండములో అచ్చయిన వార్తా పత్రిక ప్రతిని అమెరికా వార్తాప్రసారాల ఉపగ్రహం "రిలే" ద్వారా అప్పటికప్పుడే దాదాపు అదేక్షణములో మరొక ఖండములో అచ్చువేయటము సాధ్యపడింది.

షికాగోలో జరిగిన అమెరికన్ వార్తా పత్రికల ప్రచురణకర్తల సమావేశము సందర్భములో జూన్ 10వ తేదీన ఒక ప్రాంతపు వార్తను అప్పటికప్పుడే ఇతర దూర ప్రాంతాలకు ప్రసారముచేసి అక్కడి పత్రికలలో అచ్చు అయ్యేట్లు చేయటము ఎట్లాగో ప్రదర్శించారు.

రిలేయోడి జనేరోలోని విలేఖరులు "రిలే"ద్వారా అమెరికాకు వార్తలు ప్రసారం చేయటానికి బ్రెజిల్‌లో వార్తలను ఫయిలు చేశారు.

నూర్లే[న్యూజెర్సీ]లోని అమెరికా అంతరిక్ష పరిశోధనసంస్థ (నాసా) తాలూకు భూతల కేంద్రము "రిలే" ఉపగ్రహమునుంచి సంకేతాలను అందుకొని కేమ్‌డెన్ [నూజెర్సీ]కు పంపింది.

కేమ్‌డెన్‌లో అమెరికా రేడియో కార్పొరేషన్ నిర్మించిన ఒక 301-కంప్యూటర్ వార్తాపత్రిక కాలము సైజులో ఈవార్తలను అమర్చి దేవు మీదకి వీటిని మార్చి భూతల మార్గం ద్వారా షికాగోకు ప్రసారం చేసింది. అక్కన్నుంచి అమెరికాలో వందలాది పత్రికా విలేఖరులకు ఆటోమాటికు టైపు సెట్టింగులకు ప్రసారం చేయటం జరిగింది.

రిలేయోడి జనేరోలో వార్తలప్రతిని ఫయిలు చేయటానికి అవి వేలాది మైళ్ళ దూరములో ఉన్న అమెరికా వార్తాపత్రికలలో ప్రచురించబడటానికి మధ్య పట్టిన వ్యవధి కొద్ది నిమిషాలు మాత్రమే.

గత డిసెంబరు 1వ తేదీ పూ ప్రదక్షిణ కక్ష్యలో ప్రవేశపెట్టబడిన రిలే ఉపగ్రహం కమ్యూనికేషన్ల ప్రసారాలలో 500 పైచిలుకు ప్రయోగాలు చేసింది.

ప్రైవేటు కంపెనీల్లో నియమితులైన రిటైర్డు, సివిల్ ఉద్యోగులు

30 మందికి కేంద్ర హోం మంత్రిత్వశాఖ అనుమతి

న్యూఢిల్లీ, జూన్ 14

ఆల్ ఇండియా సర్వీస్‌కు, అంటే ఐ.సి.ఎస్; ఐ.ఎ.ఎస్; ఐ.పి.ఎస్.కు చెందిన 30 మంది రిటైర్డు ఉద్యోగులు, కేంద్రదేశీయాంగ మంత్రిత్వశాఖ అనుమతితో, వ్యాపార సంస్థలలో ఉద్యోగంలో ప్రవేశించారు.

సెంట్రల్ సర్వీస్, క్లాస్ I తాలూకు ఉద్యోగుల విషయంలో, వేటి పరిపాలనాధికారం కింద ఆ ఉద్యోగులు వుంటారో ఆ మంత్రిత్వ శాఖలే వారికి వ్యాపార సంస్థలలో ప్రవేశించటానికి అనుమతిని యిస్తాయి.

పింఛనీరు, ముందుగా కేంద్ర ప్రభుత్వ అనుమతిని పొందంది, అతడు రిటైరైన తర్వాత రెండు సంవత్సరాల వరకు వ్యాపార సంబంధమైన ఉద్యోగంలో ప్రవేశించరాదని సేవా నిబంధనలలో వుంది.

ఆఫీసరు సర్వీస్‌లో వుండగా అతడు ఉద్యోగంలో ప్రవేశించ కోరుతున్న యజమాని యెడల ప్రత్యేకాభిమానం చూపాడా, లేక ఆ కంపెనీలో అతడు నిర్వహించవలసిన వ్యాపార సంబంధమైన విధులలో ప్రభుత్వ సేవలో అతడు గడించిన అనుభవం, విజ్ఞానం ఉపయోగించటానికి వీలుండి అవిధంగా ఆ యజమానికి యితరులకు లేని అనుకూలత సమకూడటానికి అవకాశం వుందా-ఈ విషయాలను ప్రభుత్వం, అతనికి వ్యాపార సంస్థలో ప్రవేశించ అనుమతి యివ్వటానికి ముందు విచారిస్తుంది.

ఇంతేగాక ఆ ఆఫీసరు నిర్వహించవలసిన విధులు ప్రభుత్వానికి వ్యతిరేకమైనవిగా వుండరాదు. అతడు చేరే ఆ ఉద్యోగం కూడా గొప్పదై ఉండాలి.

కర్నూలు మునిసిపల్ కౌన్సిలు సమావేశం

కర్నూల్, జూన్ 14

"కర్నూలు పురపాలక సంఘ పరిపాలన సామరస్యంగా కొనసాగించడానికి పునాదిగా శ్రీపాలాదిరామయ్యను ఏకగ్రీవముగా ఎన్నుకోవడమే నిదర్శనమని" యీనెల 11న జరిగిన మునిసిపల్ కౌన్సిలర్ల సమావేశంలోసభ్యులు మాట్లాడినారు.

ఆంధ్ర ప్రభుత్వము నుండి కర్నూలు పురపాలక సంఘమును పదునాలుగు ప్రశ్నావళితోకూడిన ఎందుకు తీసివేయకూడదో అన్న సంజాయిషీ జాకీదుకు జవాబు వ్రాస్తూ ఇకమీదట ఇలాంటి విపయాలకు తాలివ్వకుండా నూతన అధ్యక్షుడు శ్రీరామయ్యతో ప్రతివాడుకు కావలసిన అవసరాలకు నిష్పాక్షికంగా జరుగేందుకు తీవ్రకృషి చేయగలమనే తీర్మానాన్ని శ్రీఎం.అబ్దుల్ గఫూర్ ప్రతిపాదించగా శ్రీమతి వై. వి. రేవమ్మ బలపరించింది. తరువాత ఏకగ్రీవముగా తీర్మానాన్ని కౌన్సిలు ఆమోదించినది. (స్వ. వి)

జరిమానా చెల్లించిన డా॥ రాధాకృష్ణ

ఉపరాష్ట్రపతి కావడానికి

లండన్, జూన్, 14

ఒక దేశపు ఉపాధ్యక్షుడు కిందటేటివరకు భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా ఉన్న డా॥ రాధాకృష్ణను "మీరు ఉపరాష్ట్రపతి కావడానికి ఎంత ఖర్చు పెట్టారు" అని ప్రశ్నించాడట. డా॥ రాధాకృష్ణ "10 డాలర్లు" అని జవాబిచ్చారట. ఈ పది డాలర్లర్ల ఖర్చయినా ఫీజుగా మాత్రం కాదనీ తన పేరును భారత ఓటర్ల జాబితాలో చేర్చుకోవడానికు జరిమానాగా చెల్లించాల్సివచ్చిందనీ డా॥ రాధాకృష్ణ చెప్పారు.

నిన్న రాయల్ కామన్వెల్తు సొసైటీ విందులో ఈ సంఘటన చెబుతూ డా॥ రాధాకృష్ణన్ వంటి ఒక ఉపాధ్యాయుడు భారతదేశ రాష్ట్రపతి కావడమే భారతదేశంలో ప్రజాస్వామ్య సక్రమ విజయానికి నిదర్శనమని కూడా ప్రస్తావించారు,

మాస్కో ప్రపంచ మహిళా మహాసభ

మాస్కో, జూన్ 14

అంతర్జాతీయ ప్రజాస్వామిక మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు నీవా పోపోవా ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, జూన్ 24, 29లో జరగనున్న ప్రపంచ మహిళా మహాసభ విస్తృత ప్రాతినిధ్యం కలిగి వుంటుందన్నారు. అందులో 120 దేశాల ప్రతినిధులు పాల్గొంటారు.

ఈ మహాసభ, శాంతి, జాతీయ స్వాతంత్ర్యం, స్త్రీల సమానత్వం, బాలల ఆరోగ్యం, విద్య మొదలయిన సమస్యలను చర్చిస్తుంది అన్నారామె.

ఈ మహాసభకు వచ్చే ప్రతినిధివర్గాలలో వివిధ రాజకీయ భావాలకు చెందిన ప్రతినిధులుంటారు. ఉదాహరణకు జపానీస్ ప్రతినిధి వర్గంలో వుండే 50 మంది సభ్యులూ 20 మహిళా సంస్థలకు చెందినవారు; వాటిలో ఒక్క సంస్థ మాత్రమే ప్రపంచ మహిళా సమాఖ్యకు అనుబంధ సంస్థ. అమెరికన్ ప్రతినిధివర్గముతో కూడా చాలా సంస్థలకు చెందినవారున్నారు. పశ్చిమ జర్మనీనుండి 87 మంది, తూర్పు జర్మనీనుండి 50 మంది మహిళలు వస్తారు. బెర్లిన్ నుండి వేరే ఒక ప్రతినిధివర్గం వస్తుంది. ఈ మహాసభ క్రెమ్లిన్‌లో జరుగుతుంది.

సోవియట్ నగరాలలో ఆతిథ్య సంఘాలు నెలకొల్పబడ్డాయి. అవి విదేశీ అతిథులకు తోడ్పడతాయి.

మాస్కోకు వచ్చే మహిళా ప్రతినిధులు తమతోబాటు పిల్లల్ని కూడా తెస్తే వారికి మాస్కో బాలల సంస్థలలోగాని, కుటుంబాల వద్ద గాని వసతి యేర్పాటు చేయబడుతుంది.

కారులో దొంగసారా రవాణా

గోల్‌నాకా వద్ద 5 గురి అరెస్టు

హైద్రాబాదు, జూన్ 14

దొంగతనముగా సారాయిరవాణా చేస్తున్న వారిని నిన్న వెన్నాడి ఎక్సుయిజు పోలీసులు పట్టుకున్నారు.

అంబర్‌పేట సమీపాన కొందరు ఒక కారులో దొంగసారా రవాణా చేస్తుండగా ఎక్సుయిజు పోలీసు బృందం 2మైళ్ళు వెన్నాడి గోల్‌నాకా వద్ద నిన్న పట్టుకున్నారు. ఆ కారులో 412 లీటర్ల సారాయి దొరికింది. ఈ సందర్భంగా ఐదుగురిని అరెస్టుచేశారు.

ఎలిజబెత్ రాణి దంపతులకు రాష్ట్రపతి డా॥రాధాకృష్ణ విందు

లండన్, జూన్ 14

12 రోజులపాటు బ్రిటన్‌లో అధికారికంగా పర్యటించవచ్చిన భారత రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ ఎలిజబెత్ రాణి ఎడింబరో రాజు గౌరవార్థం గతరాత్రి యిక్కడ విందు చేశారు.

భారత హైకమీషనర్ నివాసగృహమైన కెనింగ్‌టన్ ప్యాలెస్ గార్డెన్స్‌లో జరిగిన యీ విందుకు హాజరయిన ప్రముఖులలో బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్, కామన్వెల్తు సంబంధాలశాఖ కార్యదర్శి డంకన్ శాండిస్, భారత మాజీ వైస్రాయ్ మౌంట్‌బాటన్, డివన్ మైర్ డ్యూక్ విదేశ వ్యవహారాల శాఖ అండర్ సెక్రెటరీ కలరు. విందులో యీ క్రింది వస్తువులు అతిథులకు యివ్వబడ్డాయి. అవి యివి: బిరియానీ, చికెన్ కర్రీ, కూరగాయలతో తయారైన బజ్జీలు, పాపెడి పైస్ గ్రాస్, సామన్ బ్రాడ్లయిన్, మౌసీ, కాఫీ.

భారత రాష్ట్రపతి శాఖాహారి అయినందున ఆయన ద్రాక్షపండ్లు, ఆలుగడ్డతోతయారైనపదార్థాలుబటానీలతో తయారైనతినుబండారాలు, పండ్లు, క్రీం మొదలయిన వాటిని స్వీకరించారు.

తూర్పుఇండియా సంఘ అధ్యక్షులు రాయల్ కామన్వెల్తు సొసైటీ ఉపాధ్యక్షులు లార్డుస్పెన్సు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణకు స్వాగతం చెబుతూ బ్రిటిష్ రాణి ఎడింబరో రాజు భారత దేశాన్ని సందర్శించిన సమయములో వారలకు భారతప్రభుత్వం దేశప్రజలు చూపిన ఆదరాభిమానములు, చేసిన రాజోచిత మర్యాదలు ప్రస్తావించి అవి అనన్య సామాన్యమైనవన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బ్రిటిష్ రాణికి, ఎడింబరో రాజుకు జరిగిన గౌరవాదులు ఉభయ దేశాలమధ్య ఉన్న మైత్రి సంబంధాలు మరింత సన్నిహితం కావడానికి దోహదం చేశాయన్నారాయన.

భారత రాష్ట్రపతి నిన్న మధ్యాహ్నం సెయింట్ జేమ్స్ ప్యాలెస్‌కు వెళ్ళి అక్కడ లండన్ కౌంటీ కౌన్సిల్ అధ్యక్షులు సభ్యుల నగర మేయర్ ఆల్డర్‌మన్, వెస్టుమినిస్టర్ సిటీ కౌన్సిలర్ల తరఫున స్వాగత పత్రాలు సమర్పించ బడ్డాయి.

రాష్ట్రపతికి శాండిస్ విందు

ఈ కార్యక్రమానికి ముందు రాష్ట్రపతికి మార్లబరో హౌస్‌లో శ్రీ శాండిస్ మధ్యాహ్న విందు చేశారు. విందుకు హాజరయిన అతిథులలో విదేశాంగ శాఖ కార్యదర్శి లార్డుహోం, లార్డు డిల్‌హోరన్, లార్డు చాన్సిలర్, శ్రీ జాఫ్రీ రిప్సన్, [పబ్లిక్ బిల్డింగ్ వర్క్సుశాఖమంత్రి] జాన్ బోయిడ్-కార్పెంటరు (పీమాస్టర్ జనరల్ చీఫ్ సెక్రెటరీ) విద్యాశాఖ మంత్రి సర్ ఎడ్వర్డు బోయిల్, కార్మికప్రతిపక్ష ప్రముఖుడు-మరియు "పాండో" రక్షణ శాఖ అధికార ప్రతినిధి శ్రీ డెనిస్ హీలే, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్, ఇండియా, పాకిస్తాన్, సిలోన్, ఘనా, మలయా, సైప్రస్, జమైకా, ట్రినిడాడ్, టాంగో, ఉగాండా, రోడీషియా ఫెడరేషన్, న్యాసాల్యాండ్‌లకు చెందిన హైకమీషనర్లు కలరు.

కామన్వెల్తు ఇన్‌స్టిట్యూట్‌లో యేర్పాటుచేయబడ్డ కెనడా చిత్రకళ రవ ద్వివార్షిక ప్రదర్శనానికి రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ నిన్నఉదయం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ఎలిజబెత్ రాణి, డ్యూక్ ఆఫ్ ఎడింబరో కూడ హాజరయ్యారు.

ఈ సందర్భంలో ఎలిజబెత్ రాణి ప్రసంగిస్తూ భారత దేశంలో తాము జరిపిన పర్యటనవల్లను భారత రాష్ట్రపతి బ్రిటన్‌ను సందర్శించి రావడము వల్లను బ్రిటన్- భారత దేశాల మధ్యవున్న సుహృద్భావ సంబంధాలు చెక్కుచెదరకు జరుగుతున్నట్లు కనపడుతున్నదన్నారు. కామన్వెల్తులో బ్రిటన్ భారతదేశాలు చేరి వుండటం గొప్పవిలువైన విషయంగా అభివర్ణించారామె.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఉపన్యసిస్తూ కామన్వెల్తు ఆర్థిక రాజకీయ విషయాలకు సంబంధించిన వ్యవస్థ కాదని, అయితే స్వతంత్ర దేశాలకు సంబంధించిన వ్యవస్థగా వర్ణిస్తూ ఇది మానవజాతి ప్రయోజనాల కొరకు పరస్పర సహాయ సహకారములతో కృషి చేస్తున్నదన్నారు. భారత- బ్రిటన్ దేశాల సంబంధాంధ్యాలను ప్రస్తావించి బ్రిటన్, భారతదేశంలో తనకు వున్న అధికారమును భారతప్రజలకు బదిలీ చేయటం మానవచరిత్రలో మరపురాని అత్యంత ప్రధాన విషయాలలో ఒకటి అయిన తెలిపారు.

బ్రిటన్‌లోని కెనడా హైకమీషనర్ శ్రీ గ్రేజి మాట్లాడుతూ కామన్వెల్తులో భారత దేశం సభ్య దేశంగా వున్నందుకు హర్షాన్ని వెల్లడిస్తూ కెనడా మేర్పాటు చేసిన కళా ప్రదర్శనాన్ని ప్రారంభించ వలసిందిని భారత రాష్ట్రపతిని కోరారు.

పుష్కలమైన విదేశీ సహాయావశ్యకత

ప్రపంచాహార సదస్సులో శ్రీ వి. టి. కృష్ణమాచారి ప్రసంగం

వాషింగ్టన్, జూన్ 14

ఇండియా వంటి వర్ధమాన దేశాలు అభివృద్ధి పథకాలను రూపొందించుకోవటంలో రెండు రకాల సవాళ్ళను ఎదుర్కొంటున్నవని భారత ప్లానింగ్ కమిషన్ మాజీఉపాధ్యక్షుడు శ్రీవి.టి. కృష్ణమాచారి చెప్పారు.

గత బుధవారం నాడు ప్రపంచ ఆహార కాంగ్రెసులో ప్రసంగిస్తూ శ్రీ కృష్ణమాచారి ఆర్థిక వ్యవస్థలో అన్ని రంగాలలో కృషిని జాగ్రత్తగా సమన్వయపరచుకోవాలనీ సాంఘిక వ్యవస్థలో సంస్కరణలను ప్రవేశపెట్టాలనీ, అదే సమయములో ప్రణాళిక "ప్రజాభిప్రాయానికి అనుగుణముగా" అమలు జరిగేటట్టు చూడాలనీ వక్కాణించారు.

తొలి పదేళ్ళపాటు ప్లానింగ్ కమిషన్‌లో సభ్యులుగాఉన్న శ్రీ కృష్ణమాచారి అమలు జరిపించటానికి, ఫలప్రదము కావటానికి తగినంత వ్యవధి తీసుకొనే ఈ పథకాలను దీర్ఘకాలిక విదేశ సహాయం పుష్కలముగా లభించనిదే "నిర్వహించటం కష్టమవుతుంది" అన్నారు.

శ్రీ వి. టి. కృష్ణమాచారి ఆహార కాంగ్రెసుకు సమర్పించిన ఈపత్రాన్ని ఇండియా ఇంటర్నేషనల్ సెంటరు అధ్యక్షుడు డాక్టరు చింతామణి దేశ్‌ముఖ్ చదివారు.

వచ్చే పది సంవత్సరాలు ఇండియా అభివృద్ధి కృషిలో "కీలక" కాలము విదేశీ సహాయం ప్రమాణం మీద ఈ కార్యక్రమ స్వరూపం ఆధారపడి ఉంటుంది. 1961-71 సంవత్సరాల మధ్య ఇండియా ప్లానింగ్‌లో 6-14 సంవత్సరాల మధ్య బాల బాలికలకు ఉచిత నిర్బంధ విద్యను అమలు జరపటమనేది "ముఖ్యాంశ"గా ఉన్నది" అని శ్రీ కృష్ణమాచారి తమ పత్రంలో తెలిపారు.

1951 లో ఇండియా ప్రథమపంచవర్ష ప్రణాళిక ప్రారంభమైన నాటి నుంచి ప్రాధాన్యత ఇవ్వబడిన రంగాలలో మలేరియానిర్మూలన, మంచినీటి సరఫరా వంటి ఆరోగ్య పథకాలు, కుటుంబ నియంత్రణ, భూమి జల సంపదల శాస్త్రీయ సద్వినియోగము, సమాజవికాసం, విద్యుదుత్పాదన, ఉద్యోగ కల్పనవంటివి ఉన్నవి అన్నారాయన.

అయితే వ్యవసాయోత్పత్తి పెనుకబడి దిగుబడి

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ప్రకటన

(1955 హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ల చట్ట 588 సెక్షన్ ప్రకారం)

ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రకటించబడిన యీ ప్రకటన తేదీనుండి 6 వారముల తరువాత జరిపే సమావేశములో దిగువ నుదాహరించిన బైలాస్ డ్రాఫ్టు తుదిగా పరిశీలించుటకు హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపాదనలు.

పైన పేర్కొనబడిన సమావేశపు తేదీలోపున హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌కు వ్రాతప్రకటనరూపంలో పేర్కొనబడిన బైలాస్‌కు ఎవరయిన సలహాలు లేక అభ్యంతరములు చేయవచ్చు.

డ్రాఫ్టు - బైలాస్

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్, 1955 చట్టం యొక్క 521 సెక్షనులో పేర్కొనబడిన ఏ అవసరములకైన ఉపయోగించబడే ఆవరణలన్నిటి కంట్రోలు, నిర్వహణకు 588 (22) మరియు (48) సెక్షన్ ప్రకారం ఏర్పరచబడిన డ్రాఫ్టు సెంట్రల్ బైలాస్.

1. హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టం 521 సెక్షన్ ప్రకారం మంజూరీ లేక రెన్యూ చేయబడిన ప్రతి లైసెన్సు, ఆయా సమయంలో కార్పొరేషన్ కమీషనర్ చే యీ సందర్భములో వున్న ప్రకారం అట్టి రూపంలో యివ్వబడును.
2. లైసెన్సు లేక రెన్యూవల్ కొరకు దరఖాస్తు పంపినే సమయంలో ప్రతి లైసెన్సుకుగల రుసుమును మున్సిపల్ సెస్సులో అడ్వాన్సుగాచెల్లించి, అట్టి రసీదును దరఖాస్తువెంట జతపరుచవలెను.
3. వృత్తిలేక వ్యాపారము లేక దరఖాస్తు చేయబడిన లైసెన్సురెన్యూవల్‌కు ప్రారంభించు సంవత్సరమునకు, లైసెన్సు మంజూరీ లేక లైసెన్సు రెన్యూవల్ కొరకు 30 రోజులు ముందుగా దరఖాస్తుదారులు చేయవలెను.
4. ఆలస్యంగా పంపేదరఖాస్తుల విషయంలో దిగువ నుదాహరించిన అదనపు రుసుం చార్జీ చేయబడును.
   i సెం. 3. బైలాస్‌లో పేర్కొనబడిన తేదీనుండి 60 రోజులవరకు అయ్యే ఆలస్యమునకు నిర్ణీత లైసెన్సు రుసుంలో 25 శాతము.
   ii 60 రోజులకు పైగా ఆలస్యమయ్యే యెడల నిర్ణీత లైసెన్సు రుసుంలో 50 శాతము.
5. ఒక సంవత్సరంకంటే తక్కువ కాలమునకు లైసెన్సు మంజూరీ లేక రెన్యూ చేసేయెడల మొత్తం సంవత్సరమునకు నిర్ణయించబడిన రుసుములో 25 శాతము కనీసమునుబట్టి ఏ సంవత్సరంలోనైన అదేవృత్తి లేక వ్యాపారంలో అదే ప్రదేశమునకు అదనపు రుసుం 50 శాతము పైగా మంజూరయిన లైసెన్సునుబట్టి ఆయా గడువుకు నిష్పత్తిప్రకారం చార్జీ వుండును.
6. ఒకే ప్రదేశంలో ఒకవ్యక్తినే ఒక దానికంటే ఎక్కువ లైసెన్సు వృత్తుల నిర్వహించబడే యెడల ఎదయితే ఎక్కువగా వుండునో అట్టి దానిపైన చేయబడు ఎక్కువ లైసెన్సు చార్జీ మొత్తముపైన 50 శాతముకు చార్జీ చేయబడును.
7. సంవత్సరకాలంలో లైసెన్సుల, లైసెన్సుయొక్క పేరుమార్పునకు దరఖాస్తు విషయంలో లైసెన్సు మంజూరీకి నిర్ణయించిన రుసుములో 25 శాతము చార్జీచేయబడును.
8. i లైసెన్సు మంజూరీ లేక లైసెన్సు రెన్యూవల్‌కు ప్రతి దరఖాస్తు కోరబడిన ప్రకారం అన్ని వివరముల పేర్కొనుచు ఆయా సమయంలో కమీషనర్ చే ఏర్పాటుచేయబడిన ప్రకారం అట్టిరూపంలో వుండవలెను.
   ii కమీషనర్‌వల్ల తనకు కావలసిన వాటి ప్రకారం మరికొన్ని లేక ఇతర వివరములు కూడా దరఖాస్తుదారు పేర్కొనవచ్చును.
9. ప్రతివారు లైసెన్సు రెన్యూవల్ దరఖాస్తు పెంట, వివరమునకై తమకు పూర్వపు సంవత్సరం యివ్వబడిన లైసెన్సును పంపవలెను. అట్టి దానిని ముందు సంవత్సరమునకు మంజూరీ చేయబడిన లైసెన్సుతోను లేక లైసెన్సు నిరాకరించే యెడల అట్టి నిరాకరణ ఉత్తరువుతోగాని వాపసు చేయబడును.
10. లైసెన్సు మంజూరీ లేక రెన్యూ చేయబడులోపు ప్రతి వ్యక్తి గత సంవత్సరములలో వ్యాపారంచేసి వున్న యెడల అట్టి వివరపు వ్యాపారము లేక ప్రదేశములలో తనపై నిల్వయున్న లైసెన్సు రుసుం బాకీలు చెల్లినచవలసి వుండును.
11. దరఖాస్తుదారునికి లైసెన్సు మంజూరీ చేయబడులోపు అట్టి వ్యక్తినుండి బాకీయున్న ఏదయిన మున్సిపల్ పన్ను లేక రుసుములు కూడా కమీషనర్ వసూలు చేయుదురు.
12. లైసెన్సు మంజూరీ లేక రెన్యూ లేక నిరాకరించుటకు లేక రద్దుపరచుట మరియు అవసరమనిపించేయెడల అట్టి ఆవరణల మూసివేయుటకు కమీషనర్ స్వేచ్ఛయై వుండును. లైసెన్సు నిరాకరించిన రద్దుపరచినప్పుడు అట్టి వాటి కారణములు యివ్వబడును.
13. ముందు తేదీతో ముగియవలయునని కమీషనర్ ప్రత్యేక కారణముల పేర్కొనినట్లు లైసెన్సు మంజూరి కాని యెడల యీ సెక్షన్ క్రింద ప్రతి వ్యక్తికీ యివ్వబడిన లైసెన్సు ఆర్థిక సంవత్సరాంతమునకు ముగియబడును.
14. మంజూరయిన దానినిబట్టి నిబంధనలకాపీతో ప్రతివ్యక్తికి మంజూరయిన లైసెన్సు యివ్వబడును.
15. లైసెన్సు నిరాకరించబడినప్పుడు దరఖాస్తుదారునిచే చెల్లించబడిన లైసెన్సు రుసులో 2/3 వంతులు వాపసు పొందుటకు అర్హులు అట్టి పైకమును దరఖాస్తుదారు యిచ్చిన అడ్రసు లేక తనచే ప్రకటించబడిన అడ్రసుకు నిరాకరణ ఉత్తరువు యివ్వబడిన తరువాత 15 రోజులకు, యీలోపుగా తిరిగి విచారణకు పిటీషను పెట్టనియెడల లేక పిటీషన్ పెట్టబడి నిరాకరించే యెడల, నిరాకరించిన వెంటనే అకౌంట్స్ ఎగ్జామినరుచే మనియార్డరు కమీషన్ మినహాయించుకొని, మిగతా పైకం మనియార్డరు ద్వారా పంపించబడును. అట్టి పైకమును దరఖాస్తుదారు వ్యక్తిగతంగా పొందదలచే యెడల అతనికి చెల్లించబడును.
16. లైసెన్సుకొరకు చెల్లించబడే రుసుముకు కమీషనర్ తరఫున అంగీకారమునకు వ్యక్తిపేరు చేర్చుకొనుట లేక లైసెన్సు మంజూరికి లేక అనుమతించుటకై లేక లైసెన్సు మంజూరుచేసి యిచ్చుటకై కార్పొరేషన్ ఆమోదము నివ్వదు.
17. ఇవ్వబడిన లైసెన్సు రద్దుపరచుట లేక నిలిపివేయుట లేక తిరిగి తీసుకొనుట జరిగినప్పుడు లైసెన్సు కలిగిన వ్యక్తి లైసెన్సుకు చెల్లించిన రుసుము తిరిగి వాపసు తీసుకొనుటకు అర్హత కలిగియుండడు.
18. కమీషనరుయొక్క ముందుగా ఆమోదం పొందకుండా మంజూరయిన లైసెన్సు మార్చకూడదు.
19. మంజూరయినట్టి లైసెన్సును తగిన ప్రదేశంలో జాగ్రత పరచి వుంచవలెను మరియు దానిని ఎప్పుడైన దాచుట, తీసివేయుట, మార్చుట, దిద్దుట, లైసెన్సుయొక్క ఏభాగముపైన చించివేయుట జరుగకూడదు.
20. ప్రజారోగ్యము మరియు రక్షణ లేక ఏదయిన లేక లైసెన్సు నిర్బంధములకు పైగా లేక హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టంయొక్క నిబంధనలలో ఏదయిన లేక యీ బైలాస్‌కు లోపున్న ప్రకారం లైసెన్సుయొక్క నియమముల పాటించక, తీసివేసిన, నిలిపివేసిన, రద్దుపరచిన యెడల లేక పరిసరముల మూసివేసిన: అట్టి దానిని తన స్వాధీనం చేసుకొన్న అట్టి మోసము చేయబడినవారు నేరస్తులైనా కాకపోయినా వాటి ఆధారంగా తగుచర్య అవసరమని విచారించి కమీషన్ అమలు జరిపెదరు. ప్రదేశమును మూసివేసియెడల పగులగొట్టి తెరచుటకు కమీషనరుకు అధికారం గలదు. మరియు లైసెన్సుదారు బాధ్యత ఖర్చుపైన తగిన విధంగా చేయబడును.
21. ప్రతి లైసెన్సుదారు ప్రదేశములు దేనికి సంబంధించినవో చూపుచు ప్రవేశ ద్వారమున గుర్తుగల బోర్డులనుంచి లేక దానిపైన మంజూరయిన లైసెన్సు నెంబరువేసి వుంచవలెను.
22. హెల్తు మెడికల్ ఆఫీసరు, లైసెన్సు ఆఫీసరు, హెల్తు అసిస్టెంట్ మెడికల్ ఆఫీసరు: లేక అధికారం పొందిన ఏ అధికారి అయిన కమీషనరుచే లిఖిత పూర్వకంగా చూపించబడినప్పుడు లైసెన్సు ప్రదేశములు. లైసెన్సుపెట్టిన ప్రదేశమును చూచుటకై లైసెన్సుదార్లు రాత్రి కాని పగలు కాని చూపించవలసి యుండును. మరియు అధికార్లు వ్రాత మూలకమైన సూచనలు యిచ్చినప్పుడు వాటిని తగిన సమయంలో నిర్వహించవలసి వుండును.
23. ఈ సెక్షన్ ప్రకారం లైసెన్సు పొందుటలో విఫలము చెంది ఏదయిన నేరమునకు శిక్షార్హుడైన వ్యక్తి, మేజిస్ట్రేట్ చే పూర్తిగా వసూలు చేయవలసిన జరిమానావంటి అదనపు వాటిని, లైసెన్సుకు చార్జీ చేయబడునట్టి పైకమును మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించవలెను. మరియు ప్రాసిక్యూషన్ ఖర్చులు నిర్ణయించే యెడల అట్టి దానిని మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించవలెను. లైసెన్సుకు చెల్లించినట్టి రుసుము నేరస్తుడు వాపసు తీసుకొనుటకు అర్హుడు కాడు.
24. కార్పొరేషన్ చే మార్పు చేయబడుటనుబట్టి యీ సెక్షను క్రింద ఏ లైసెన్సు మంజూరీకయిన లైసెన్సు రుసుమును నిర్ణయించుట లేక మార్చుట లేక ఇతర రుసుముల చేయుటకు కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీకి అధికారం గలదు.
25. లైసెన్సు రెన్యూలు నిరాకరించినట్లు లైసెన్సు దారుకు తెలియ చేయబడియున్నట్లు ఉత్తర్వులు ఇచ్చేంతవరకు, న్యాయము, నిబంధనలు, బైలాస్, రెగ్యులేషన్‌లు మరియు మామూలు అన్ని నిబంధనలబట్టి దరఖాస్తులో పేర్కొనబడిన తక్కువ గడువు లేక సంవత్సరమునకు ఆమోదించబడుటకు, లైసెన్సు రెన్యూవల్ దరఖాస్తు తీర్మానించబడును.
26. ఈ బైలాస్‌ను ధిక్కరించిన వారికి నేరంగా శిక్ష విధించబడును.

(ఎ) సూరు రూపాయిల నష్టపరిహారం మరియు ఇంకా ధిక్కరించుట జరుగుచుండే యెడల మొదటి దాని తర్వాత జరుగుచున్నన్ని రోజులకు రూ. 10/- నష్ట పరిహారం చెల్లించవలెను.

(బి) మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్‌నుండి లేక అధికార్లను దిక్కరించుట ఆపని వ్రాతపూర్వకమైన నోటీసు ముట్టిన తర్వాతకూడా ఇంకా ధిక్కరణ జరుగుచుండే యెడల ఆసమయములో రోజు పదిరూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించవలెను.

హైద్రాబాద్ (సం) ఎమ్. లోకనాథం, ఐ. ఎ. ఎస్.
కమీషనర్

ముందు పాకిస్తాన్‌లో రిఫరెండం అవసరం
పాకిస్తాన్ నాయకులకు బక్షీ జవాబు

శ్రీనగర్, జూన్ 14

కాశ్మీరులో రిఫరెండం జరిపి చాలని పాకిస్తాను చేస్తున్న గోలను కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహ్మద్ పరిహసించాడు.

నిన్న సాయంత్రము ఐ. ఏ. ఎస్. ఐ. ఏఫ్. ఎస్. ప్రొబేషనర్లు వందమ దిగల సమావేశములో ప్రసంగిస్తూ కాశ్మీరు ప్రధాని బక్షీ నియంతృత్వంక్రిందనలిగిపోతున్న తమప్రజల అభిలాష లేమిటో తెలుసుకోడానికి ముందు పాకిస్తాను నాయకులు పాకిస్తానులో రిఫరెండం జరుపుకోండి అపసరమన్నాడు. 1953నుండి కాశ్మీరులో జనరల్ ఎన్నికల సూచములో రిఫరెండంలు జరిగాయి, ప్రజలు కాశ్మీరు భారతాంతర్భాగమని తేల్చారు. ఇంతేకాదు, 1947 లో పాకిస్తాన్ దాడి సందర్భముగా జిన్నా ప్రలోభపెట్టి నాయకుడుగాఉన్న కాలములో కాశ్మీరు ప్రజలు భారతదేశముతో తమ సంబంధాలు కాపాడుకోడానికి సాహసముగా ఎదిరించి పోరాడారు. ఇంతకన్న ప్రజాభిప్రాయాన్ని గ్రహించడానికి వేరే మార్గాలు అనవసరం అని బక్షీగులాంమహ్మద్ ప్రకటించారు.

పాకిస్తాను ప్రజలకు ఈ నాటికీ ఎన్నికలంటే ఏమిటో తెలియని పరిస్థితులు పెట్టుకొని ఏ ముఖముతో పాకిస్తాను కాశ్మీరులో రిఫరెండాన్ని కోరుతున్నదని బక్షీ ప్రశ్నించాడు.

కాశ్మీరులో ముస్లింలు ఎక్కువ కాబట్టి పాకిస్తాన్‌కే అది చెందాలన్న వాదనను కూడా బక్షీ ఖండించాడు. కాశ్మీరు భారతాంతర్భాగం, భారత దేశములో రెండవ ప్రధాన జనాభా ముస్లిములే. పశ్చిమ పాకిస్తానులో నివసిస్తున్న ముస్లిములకన్న భారత దేశంలో ఉన్న ముస్లిముల సంఖ్యయే హెచ్చుఅని బక్షీ తెలిపాడు.

నాల్గవ ప్రణాళిక సోవియటుయూనియన్ సహాయం
ఎక్కువగా ఉండగలదని శ్రీ మనుభాయిషా వివరణ

ఢిల్లీ, జూన్ 14

భారత నాల్గవ పంచవర్ష ప్రణాళికలోని పల్లికువిభాగపు ప్రాజెక్టులకు సోవియట్ యూనియన్ అత్యధికంగా సహాయంచేసే అవకాశం ఉన్నదని అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయిషా నిన్న మాస్కో నుండి తిరిగివచ్చిన అనంతరం తెలిపారు అయిదు సంవత్సరాలాల వాణిజ్య ఒప్పందంపై ఇటీవల శ్రీ షా మాస్కోలో సంతకాలు చేసి వచ్చారు. ఇట్టి ఐదు సంవత్సరాల వాణిజ్య ఒప్పందాల హంగెరీ చెకోస్లవేకియాలతో చేసుకోవడానికి తాముప్రాథమికసంప్రదింపుల పూర్తి చేశామని గూడా వీరు తెలిపారు.

పోలీసు కానిస్టేబుల్ ఆత్మహత్య

తాడేపల్లిగూడెం, జూన్ 14

కొవ్వూరు సబ్ జైలులో డ్యూటీపైగల పోలీసు కానిస్టేబుల్ రత్నం ఈనెల 11వ తేదీన తుపాకితో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఆత్మహత్యకు సంబంధించిన మిగతా వివరాలు తెలియరాలేదు.

పెకింగ్‌లో పాక్ సమాచార కేంద్రం

రావల్పిండి, జూన్ 14

చైనా రాజధాని పెకింగ్‌లో పాకిస్తాన్ ప్రభుత్వం త్వరలో ఒక సమాచార కేంద్రాన్ని ఏర్పాటుచేయనున్నట్లు ఇక్కడ ప్రకటించబడింది. జపాన్ రాజధాని టోకియోలోగల పాకిస్తాన్ ప్రచార యంత్రాంగాన్ని కూడా విస్తరిస్తారట.

బందరులో పంచదార పంపిణీ
తహసిల్దార్ వివరణ

బందరు, జూన్ 14

బందరులో పంచదార అమ్మకము ప్రజల సౌకర్యార్థమై లైఫ్‌యిన్స్యూరెన్సు ఎంప్లాయీస్ యూనియన్‌కు ఎన్.జి.ఓ.ల కన్సూమర్సు కోఆపరేటివు సొసైటి మచిలీపట్నం కన్సూమర్సు కోఆపరేటివు సొసైటీ (పెడన) కన్సూమర్సు కోఆపరేటివు సొసైటీ సుల్తానగరము సహకార పరపతి సంఘానికి బందరు మార్కెట్టులో పూర్వం వున్న 57 మంది డీలర్లసంఖ్య 100కి పెంచి సులభ పద్ధతిలో కొనసాగిస్తున్నట్లు మొహరం పండుగకు ముస్లింలకు ప్రత్యేక పర్మిట్లు యిచ్చినట్లు వివాహాదిశుభకార్యాలకుకూడా ప్రత్యేక పర్మిట్లు యిస్తున్నారని, హోటళ్ళకు, కూల్‌డ్రింకు షాపులకు కూడా సప్లయి చేస్తున్నట్లు బందరు తహసీల్దారు శ్రీ ఎం.డి. సంజీవరావు తెలిపారు.

పంచదార అమ్మకంలో ప్రజలకు యిబ్బందులు కలిగించినవారిపై తీసుకొంటామని ఆలాంటి విషయాలు ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. మే నెలలో సుమారు 840 బస్తాల పంచదార బందరులో అమ్మినట్లు కూడా ఆయన తెలియజేశారు. ఎంత మందికి కోటాలు యిచ్చినప్పటికీ ప్రజలకు మార్కెట్టులో పంచదార దొరకడము లేదని ప్రజలను కొంటున్నారు.

(స్వ. వి.)

కె. నరసింగరావు మృతికి సంతాప ప్రకటన
కర్నూల్ జిల్లా వెనుకబడ్డ జాతుల సంఘంచే

కర్నూలు, జూన్ 14

కర్నూలు జిల్లా వెనుకబడిన జాతుల సంఘం శ్రీ ఎస్. నాగప్ప అధ్యక్షతన సమావేశమై నంద్యాల వాస్తవ్యులు, కాంగ్రెసులో తన జీవితాన్ని అంకితం చేసిన శ్రీ కాదరబాదు నరసింగరావు మరణానికి సంతాపము ప్రకటిస్తూ, వారికుటుంబానికి సానుభూతి తీర్మానాన్ని శ్రీ కె. రాజరత్నం ప్రతిపాదించగా శ్రీ కె. యి. బహద్దుర్ బలపరిచినారు.

శ్రీ నాగప్ప మాట్లాడుతూ శ్రీ నరసింగరావు స్వాతంత్ర్యము రాకమునుపే ఆత్మకూరులో హరిజన విద్యార్థులకు వసతి గృహాలు హరిజన సంక్షేమకార్యక్రమాలను ధైర్యంగా ప్రారంభించాడు. అన్నారు.

విజయవాడ వేర్‌హౌస్ సలహా సంఘం

విజయవాడ, జూన్ 14

ఈ దిగువ నుదహరించిన సభ్యులు సెంట్రల్ వేరుహౌసింగు కార్పొరేషన్, న్యూఢిల్లీ వారిచే సెంట్రల్ వేరుహౌస్, విజయవాడ ఎడ్వైజరీ కమిటీకి నియమించబడిరి.

అధ్యక్షులు శ్రీ వి. కేశవరావు, ప్రెసిడెంటు, కృష్ణజిల్లా కోఆపరేటివు మార్కెటింగు సొసైటీ లిమిటెడ్, విజయవాడ. శ్రీ మీరుమొయిజదీన్, వేరుహౌస్‌మెన్, కార్యదర్శి సభ్యులు

శ్రీ నీలకాంతయ్య, శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు, శ్రీ యస్. యమ్, ఏఖండ్యూస్, [వైరుమెన్, విజయవాడ మునిసిపాలిటీ]

శ్రీ యమ్. వి. సుబ్రహ్మణ్యం, ఏజంటు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శ్రీ కె. వెంకటేశ్వరన్, ఏజంట్, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా శ్రీ యి. బి. వి. రాఘవయ్య, ప్రెసిడెంట్, కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకు. శ్రీ యన్. రామచంద్రరావు నాయుడు, ప్రెసిడెంటు, పంచాయతీ బోర్డు, బోడ్డపాడు. శ్రీ యల్. చిన బరం, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, గొల్లపూడి.

[స్వ. వి.]

ఐదుగురు బందిపోటు దొంగల వధ

భోపాల్, జూన్ 14

మధ్య ప్రదేశ్‌లోని చంబల్ లోయలో దోపిడి కృత్యాల సాగించే పెద్ద బందిపోటుదొంగల నాయకుడు కుబరాన్ సింగ్ ఆతనినలుగురు అనుచరులు మొరెనా జిల్లాలోని పాగారడామ్‌వద్ద పోలీసులచే వధింపబడినారు. వీరివద్ద పోలీసులకు 1.303 రైఫిల్ మూడు, 12 బోర్ తుపాకులు ఒక ఎం. ఎల్ తుపాకి ఆరురౌండ్ల తుపాకి మందు లభించినవి. ఈ దొంగలు లేవనెత్తుకొని వెళ్ళిన జస్వంత్ అనే బాలుడుగూడా రక్షింపబడినాడు.

నిర్బంధ డిపాజిట్ స్థానే ప్రావిడెంట్ ఫండ్ రేటు హెచ్చింపు
హిందుమజ్దూర్ సభ సూచన

బొంబాయి, జూన్ 14

హింద్ మజ్దూర్ సభ కార్యవర్గము నిన్న ఒక తీర్మానం ద్వారా నిర్బంధ పొదుపు పథకాన్ని ఉపసంహరించుకోవాలిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. దీనికి బదులు ప్రానిడెంటుఫండ్ విరాళంరేటుపెంచాల్సిందిగా సూచించారు.

నిర్బంధ పొదుపు పథకం జులై 1 నుండి అమల్లోకి వస్తున్నది.

ప్రావిడెంట్ ఫండ్ విరాళం రేటు హెచ్చిస్తే భారం ఒక్క కార్మికులపైనే కాక యజమానులపై కూడా కొంతపడి అవుతుందని తీర్మానంలో ఉంది.

ఈ సమస్య పరిశీలించడానికి ఒక త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిందిగాకూడా మజ్దూర్ సభ కార్యవర్గం తీర్మానించింది. దేశరక్షణ కృషికి భంగకరంగా పరిణమించే ఎట్టి చర్యలకూ దిగరాదని హిందుమజ్దూర్ సభ తన అధీనంలోని కార్మికులకు సందేశమిచ్చింది.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల కార్యక్రమం

హైద్రాబాదు, జూన్ 14

కాంగ్రెసు సంస్థాగత ఎన్నికల సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి.

వివిధ కాంగ్రెసు కమిటీల ప్రాథమిక సభ్యత్వపు జాబితాల్ని ప్రదేశ్ పరిశీలక సంఘం పరిశీలించి తన నివేదికను జూన్ 25 నాటికి అందిస్తుంది.

ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంప్రకారం కాంగ్రెస్ ప్రాథమిక సభ్యుల నికరపు జాబితాలు జులై 5న ప్రచురించ బడాలి. ప్రాథమిక సభ్యులచే మండలకమిటీల సభ్యుల ఎన్నిక జులై 15 నాటికి పూర్తి కావాలి.

సెప్టెంబరు 13న ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నుకోబడుతుంది. అప్పటికే జిల్లాకాంగ్రెసుకమిటీల ఎన్నికలు పూర్తి అయిపోయి ఉండాలి. సెప్టెంబరు 12న ఎ. ఐ. సి. సి. కి ప్రతినిధుల ఎన్నిక జరుగుతుంది.

బక్రోలీ డయరీఫారం
కేంద్రార్థిక మంత్రి శ్రీ మురార్జీ సందర్శన

బరోడా, జూన్ 14

ఇక్కడికి ఆరు మైళ్ళ దూరానగల గో సంవర్ధన కేంద్రం బక్రోలీ డయరీ ఫారంను కేంద్రార్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి నేడు సందర్శించారు.

ఈ డయరీ ఫారంను ఒక ట్రస్టు నిర్వహిస్తున్నది. ఇందులో 350 గోవులున్నాయి. ఇవి రోజూ 900 లీటర్ల పాలు ఇస్తాయి.

వానరుడు నానారాయ

మెసర్స్ కల్లసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (42262)

హైద్రాబాద్, జూన్ 14

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు	
పాలకులు బియ్యం	54-00 59-00
గుజ్జులు	60-00 62-00
నెం 10 నెంబర్లు	52-00 56-00
దొడ్డు బియ్యం	48-00 51-00
బసంగి	51-00 52-00
నానకరాలు	58-00 61-00
బంగారు తీగెలు	
గొట్టె బియ్యం 24 నెంబర్లు	64-00 66-00
ఎస్. కె. కె. బియ్యం	62-00 65-00
కొత్తసాంబర్లు	64-00 74-00
పాత సాంబర్లు	68-00 76-00
కుసుమ బియ్యం	
చక్కొన్నలు	87-00 88-00
చెట్టిజొన్నలు	29-00 35-00
తెల్లజొన్నలు	42-00 48-00
దనువు	145-00 147-00
కందులుపెద్దవి	62-00 67-00
కందులుచిన్నవి	58-00 60-50
మనుములు	70-00 79-00
సెనగలు	44-50 45-25
పెసలు	44-00 47-00
ఉలవలు	30-50 31-50
వెల్లం	88-00 98-00
మిరపకాయలు	220-00 290-00
చింతపండు	45-00 67-00
వుల్లిగడ్డ	20-00 27-00
యెల్లిగడ్డ	80-00 88-00
తెల్లనువ్వులు	91-00 117-00
ఆముదాలు	56-00 58-00
ధనియాలు	70-00 75-00
కుసుమలు	47-00 48-00
జలాతిపల్కు పెద్దది	110-00 112-00
ఇలాతిపల్కు సం॥13	75-00 82-00
బన్సిగోధుమలు	60-00 70-00
శర్‌బతిగోధుమలు	52-00 58-00
కందిపప్పు పెద్దది	84-00 88-00
కందిపప్పు చిన్నది	79-00 83-00
సెనగపప్పు	55-00 56-00
మినుపపప్పు	103-00 105-00
పెసరపప్పు	65-00 68-00
పల్కునూనె 10కిలో	18-50 18-68
కల్లిపిండి	25-00 25-25
అనుములు	
పత్తి గింజలు	36-00 38-00

బ్రహ్మపుత్రానది పరవళ్లు

గౌహతి, జూన్ 14

బ్రహ్మపుత్రానది ఒడ్డునే బార్పేట రోడ్‌కు దక్షిణముగా ఉన్న బహోరీ అనే గ్రామం నదీప్రవాహ వేగంవల్ల ఒడ్డుకోయబడి నదీప్రవాహంలో కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ గ్రామంలో 600 కుటుంబాలున్నాయి.

ఈ గ్రామమేకాక మౌజన్‌చాంగ్, జాఫ్‌జార్, నాపుగావు, మండి, బర్పేటలకు కూడా ఒడ్డులు కోతకు గురయ్యే అవకాశాలున్నాయట.

గత వారమంతా ఎగువ ప్రదేశాల్లో వర్షాలుపడినందున బ్రహ్మపుత్రానది వరదనిటిమట్టం పెరుగుతూనే ఉంది.

ఉత్తర కామరూప్ జిల్లాలోని నదులుకూడా పరవళ్ళు త్రొక్కుతున్నాయి.

మద్రాసు యు. ఎస్. ఐ. ఎస్. కొత్త డైరుక్టరు అబ్రహాం ఎం. సర్కిన్
మద్రాసు, జూన్ 14

మద్రాసులోని అమెరికా సమాచార కార్యాలయం డైరెక్టరుగా రెండో పెజీస్ స్థానే అబ్రహామ్ ఎం. సర్కిన్ నిన్న మద్రాసు వచ్చారు.

శ్రీ సర్కిన్ అంతర్జాతీయ వార్తారంగంలో దీర్ఘానుభవంగల వ్యక్తి. వయస్సు 49 సంవత్సరాలు. కొలంబియా యూనివర్సిటీ[న్యూయార్కు] నుంచి బి. ఏ., ఎం. ఏ డిగ్రీలు తీసుకొన్నారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికాసైన్యం తాలూకు దూరప్రాచ్య దళపు వార్తా విభాగం అధిపతిగా పనిచేశారు.

నేడే చూడండి!
ప్రతి రోజూ 3 ఆటలు... 2 గం. 6 గం. 9.45 గం.
బసంత్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి
శివకవి
సంపూర్ణ కలర్ చిత్రం
నిర్మాత: ఎన్. శంకరరెడ్డి-నిమ్మలయ్య-సి. యస్. రావు
దర్శకుడు: పి. పుల్లయ్య

సెంట్రల్ రైల్వే
ప్రకటన

హైద్రాబాద్ గుడ్‌షెడ్ కార్యాలయం నోటీసుబోర్డుపై ప్రకటించిన జాబితాప్రకారం హైద్రాబాద్ గుడ్స్ ఆఫీసులో ఎవరికి హక్కులేనట్టివి, సంబంధించినట్టి వస్తువులను భారతాధ్యక్షుని తరపున ఇండియన్ రైల్వేల చట్టం 55 మరియు 56 సెక్షన్ ప్రకారం 30-6-1968 ఆదివారం ఉ॥ 10-0 గం॥ బహిరంగ వేలంలో అమ్మబడును. వేలంకు వుంచబడిన వస్తువులు మేలురకం మరియు పరిమాణం సరైనవని నిరూపించుటకు రైల్వేవారు బాధ్యులుగారు మరియు వేలంకు గల వస్తువులను నిలిపివేయుదురు. వస్తువులను 29-6-68 శనివారం ఉ॥ 11-0 నుండి 1-0 గం॥ మరియు 2-0 నుండి 5-0 గం॥ మధ్య తనిఖీ చేసుకోవచ్చును.

బహిరంగ ప్రకటన

హైద్రాబాద్, సైదాబాద్‌లో వున్నట్టి జగత్‌టాకీస్, దీనిని పూర్వం నిగార్‌టాకీసుగా పిలువబడిన యున్నట్టి దాని ఆవరణలోగల భవనములు, పరికరములు, మిషనరీ మొదలగు వాటితోసహా మొత్తం శ్రీ మహమ్మద్ కాలిముల్లాఖాద్రి మరియు శ్రీమతి మణికర్ణికాదేవిగార్లనుండి నేను నా సోదరులు కొనుటకు నిశ్చయించుకొని అడ్వాన్సు పైకం చెల్లించియున్నాము.

కావున పైన పేర్కొనబడిన ఆస్తికి ఎవరికయిన ఏ విధమైన హక్కు, ఆభ్యంతరము, అధికారము లేక అమ్ముకమునకై ఏ విధమైన ఆక్షేపణలున్నయెడల యీ నోటీసు ప్రకటించిన తేదీనుండి 15 రోజులలోపు దిగువ సంతకం చేసిన వారికి తెలియపరుచవలెను. తరువాత వచ్చే అభ్యంతరములు పరిగణ్ణించబడవు.

(ఎస్. రాజేశ్వరరావు)
కంట్రాక్టర్,
కవాడిగూడ, హైద్రాబాద్.

18 వ వారం:
పుష్ప పిక్చర్స్ వారి:
తాజ్ మహల్ (ఈస్ట్‌మన్ కలర్)
ప్రభాత్-హైద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30.
—విజయ రిలీజ్.

లైట్ & పవర్‌కు
ఆలిండ్ కేబుల్స్
అల్యూమినం ఇండస్ట్రీస్ లిమిటెడ్
కండార (కేరళ)
వారిచే తయారుచేయబడినవి
అధికారం పొందిన డీలర్లు:
ఓరియంటల్ ఏజన్సీస్
153, రాష్ట్రపతి రోడ్,
సికింద్రాబాద్, ఫోన్: 72739.
100/3 మున్సిపల్ ఆఫీసురోడ్, విజయవాడ: ఫోన్: 1249.
(ABA)

10 వ సంయుక్త వారం
బి. ఆర్. ఫిలిమ్స్:
గుమ్‌రాహ్
నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. ఛోప్రా. సంగీతం: రవి.
సంభాషణలు: అక్తరుల్ ఇమామ్.
తా: అశోక్‌కుమార్, మాలాసిన్హా, సుల్‌నిదత్.
దిల్‌షాద్ హైద్రాబాద్ — అజంతా సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.
మరియు గుల్జార్ — బౌరంగాబాద్.
—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

ఆఖరి వారం
హృదయముల చలింపజేయు ఉత్తమ కుటుంబ గాథ
వివాహితులైన స్త్రీ పురుషుల సమస్యల చిత్రించిన అత్

నేటి రాత్రి

శ్రావ్యమైన పాటలు: కడుపుబ్బ నవ్వించు హాస్యం గల చిత్రం

బుందేల్ ఖండ్ ఫిలిమ్స్ సమర్పించు:

ముల్ జిమ్

తా: ప్రదీప్ కుమార్, షకీల, ఎస్. ఎ. అన్సారి, నిలోఫర్, నసీన్, జానీవాకర్.

నిర్మాత అండ్ దర్శకుడు: ఎన్. ఎ. అన్సారి

సంగీతం: రవి లిరిక్స్: షకీల్

ప్యాలెస్- హైద్రాబాద్
అలంకార్- సికింద్రాబాద్

రెండు థియేటర్లలో
నేడు, రేపు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

4 వ సంయుక్త వారం

వాసు ఫిలిమ్స్ (మద్రాసు)

భరోసా

తా: గురుదత్, ఆషాపరేఖ్, మహమూద్, సుభాఖోటె.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్- హైద్రాబాద్
మనోహర్- సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30.
ఉ॥ 10-00 నుండి 12-00 గం. మధ్యన అడ్వాన్సు బుకింగ్.

మరియు
ముకరం చిత్రలేఖ
జాల్నా బీదర్
రమేష్
నిజామాబాద్

తదుపరి మార్పు:
సాదియా- బొరంగాబాద్

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

లేఖావళి

వికారాబాదు పశువుల సంత పరిస్థితి

అయ్యా!

ఇక్కడ గత (50) సంవత్సరముల నుండి పశువుల సంత జరుగు చున్నది. ఇది తెలంగాణా ముఖ్య పశువర్తక కేంద్రాలలో ఒకటి. ప్రతి ఆదివారం సంత జరుగును. దేవిణి, హళ్ళి, షోలాపూరు, రేణాపూరు మొదలగు ప్రాంతములనుండి పశువులు వచ్చును. పశువుల సంఖ్య 3 వేలకుపైగా ఉంటుంది ఇంతకుముందు సంత జరుగుచున్న ప్రదేశంలో మునిసిపాల్టీవారు ఇళ్లను నిర్మించారు. ఈ నిర్మాణము 5 సంవత్సరములు కావస్తున్నవి. 6 సంవత్సరాలలో నిర్ణీతస్థలము లేక వర్తకులు నానాబాధలుపడుచున్నారు పశువులకు త్రాగేనీరు దొరకటము గూడా కష్టము. కడవకు 3 న. పై. చొప్పున ఇచ్చి నీళ్ళు పోయించుకుంటారు. ఇటువంటి గొప్ప పశువర్తక కేంద్రాన్ని నిర్లక్ష్యము చేయటము తగదు. కనుక ప్రభుత్వంవారు వెంటనే స్థలమును నిర్ణయించి, వర్తకుల బాధలను నివారించ వలసినదిగా ప్రార్థిస్తున్నాము.

ఇట్లు
పాతూరు యువజన సంఘ సభ్యులు
తా॥ వికారాబాద్.

దేవరకొండ సమితి ఉపాధ్యాయుల ఇక్కట్లు

అయ్యా!

వేసవి సెలవులలో ఉపాధ్యాయులు ఉండరు వారికి వేతనములు ఎట్లు పంచగలుగుదురు అన్న దృష్టితో దేవరకొండ సమితిలోని ఉపాధ్యాయులందరి వేతనములు బి. డి. ఓ. గారే బ్యాంకునుండి రకము పొందినారు. ఒక్కొక్క ఉపాధ్యాయుడు కేంద్రప్రధానోపాధ్యాయులను వెంట తీసుకొని సమితి ఆఫీసునుండి వేతనము పొందగలరని బి. డి. ఓ. గారు తెలిపారు. ఈపద్ధతి ప్రకారం కేంద్రప్రధానోపాధ్యాయులు ఎన్ని యోసార్లు సమితి ఆఫీసుకు వెళ్ళవలసి వచ్చినది. ఇదియునుగాక అనేకమంది ఉపాధ్యాయులకు వేతనములు ఆలస్యముగా దొరుకుటయేగాక అనేక కష్టములకు గురికావలసి వచ్చెను. పై అధికారులు ఇకముందు ఇలా జరుగకుండా చేయాలని మనవి.

ఇట్లు
వి. రాములు,
దేవరకొండ.

పాఠశాల ముందు పాడుబడ్డ మోటబావి

అయ్యా!

హిమాయత్‌నగర్ ప్రభుత్వమాధ్యమిక పాఠశాల పేరుతో, నారాయణగూడలో గల మిడిల్ స్కూలు ముందు పాడుబడిన పెద్ద మోటబావి కలదు. దీని గోడలు పూర్తిగా పడిపోయిన కారణముగా, ఇచటి విద్యార్థులకు ప్రమాదము వాటిల్లే పరిస్థితి ఎంతేని కలదు. ఇటీవలనే ఒక బాలుడు ఈ బావిలో పడి మరణించియున్నాడు.

బాల్య తరగతులనుండి, రెండు పిప్పలతో నడుచుచున్న ఈ పాఠశాల విద్యార్థుల సంఖ్య అధికంగా కలదు. పాఠశాల తెరచుటకు ముందు మరియు ఇంటర్వెల్ సమయాల్లో బాలురు తిరుగాడే ఆటస్థల మధ్యలోనే ఈ బావి వున్నందున పిల్లలు ఇళ్ళకు తిరిగి వచ్చువరకు తల్లితండ్రులు దిగులు పడవలసి వచ్చుచున్నది. కావున మరొక్కటి ప్రమాదము జరుగకముందే, ఈ బావిని పూడ్పించుటకుగాని, లేదా చుట్టు ఎత్తయిన గోడలుపెట్టుటకుగాని ప్రభుత్వము తక్షణమేచర్య తీసుకోవలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు
పి. వి, రామనర్సయ్య
హైద్రాబాదు
13-6-63

రాకపోకలు

సవరించిన పర్యటన కార్యక్రమము ప్రకారం పరిశ్రమలశాఖామంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య జూన్ 15, 16వ తేదీలలో లోగడ ప్రకటించిన కార్యక్రమాలలో పాల్గొని, జూన్ 17వ తేదీన ఉదయము 8 గంటలకు కాకినాడనుంచి అన్నవరంకు బయలుదేరుతారు. అక్కడనుంచి రాజమండ్రి వెళ్ళి చర్మకార పనివారల సమావేశములో ప్రసంగిస్తారు. జూన్ 18వ తేదీన ఉదయం రాజధానికి తిరిగి వస్తారు.

ఆరోగ్య, వైద్యశాఖలమంత్రి శ్రీ ఎన్. ఆర్. వై. శివరామప్రసాద్ నిన్న సాయంత్రం హైదరాబాదునుంచి గుంటూరుకు బయలుదేరి వెళ్లారు. కారంచేడు, విజయవాడ, చల్లపల్లి, మచిలిపట్నంలలో పర్యటించి జూన్ 18వ తేదీ ఉదయము రాజధానికి చేరుకుంటారు.

కేంద్ర రేడియో సమాచారశాఖల మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి తాడేపల్లిగూడెం, విజయవాడ, కడపలలో పర్యటించి జూన్ 18వ తేదీన నెల్లూరు వెళ్తారు. అదేరోజున కొత్త ఢిల్లీకి బయలుదేరుతారు.

పంజాబ్ లో లక్షన్నర టన్నుల ధాన్య సేకరణ

అందుండి ఇతర రాష్ట్రాలకు 85 వేల టన్నుల ధాన్యం పంపిణీ

చండీగఢ్, జూన్ 14

కేంద్రం ప్రారంభించిన ధాన్య సేకరణ పథకం కింద పంజాబ్ ప్రభుత్వం లక్షా 55 వేల టన్నుల బియ్యాన్ని 1962 అక్టోబరు 1నుండి ఇప్పటివరకూ సేకరించినట్లు ఒక అధికార ప్రతినిధి ద్వారా తెలిసింది.

అంటే నిర్ణీతమైన టార్గెట్‌కన్న ఈ ధాన్యసేకరణ 5 వేల టన్నులు ఎక్కువగా సాగింది. 1963 సెప్టెంబరు 30 వరకూ యీ ధాన్యసేకరణ పంజాబ్‌లో కొనసాగించబడుతుంది.

సేకరించబడిన ధాన్యంలో 85 వేల టన్నులు అస్సాం, పశ్చిమ బెంగాల్, గుజరాత్, జమ్మూ-కాశ్మీర్, బిహార్, ఒరిస్సా రాష్ట్రాలకు పంపబడింది. మిగిలిన 70 వేల టన్నుల ధాన్యమూ పంజాబులోనే రిజర్వులో ఉంచబడింది.

ఇంతేకాక పంజాబు నుండి బిహార్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, రాజస్థాన్‌లకు 20వేల టన్నులనూకలు కూడా పంపబడ్డాయి,

ధరలు పడిపోయిన సందర్భంలో ప్రభుత్వం ఆదుకోదలిచినందున పంజాబులో కేంద్రం తరపున 2 న్నర వేల టన్నుల గోధుమలు కూడా కొనడం జరిగింది.

కర్నూలు పట్టణ పరిస్థితులు

పట్టణ మున్సిపల్ చైయిర్మెన్ వివరణ

కర్నూల్, జూన్ 14

"కర్నూలు పట్టణంలో ప్రతి వీధులలో పారిశుద్ధ్యం లేకపోవడానికి కారణాలేమిటో తెలుసుకొని ప్రజలకు ఆరోగ్య సదుపాయాలు కలుగజేసేందుకు తీవ్రచర్యలు తీసుకొంటానని" పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య పట్టణంలోని బంగారుపేట, వడ్డేవీధి; రైల్వేస్టేషన్ ప్రాంతములోని గుడిసెలు చూచి పై విధంగా తెల్పారు.

శ్రీ రామయ్యవెంట మున్సిపల్ కమిషనరు శ్రీ డి. రామచంద్రారెడ్డి హెల్తు ఆఫీసరు శ్రీ జె. లక్ష్మణసింగ్ కాకూరు; ఎ. దేవదానం: ఎ. నాగప్ప వున్నారు.

తర్వాత రైల్వేహమాలీలకు ప్రత్యేకంగా వసతి గృహాలను ఏర్పాటు చేయుటకు స్థలము నిర్ణయించాలని; వారికి కూలీ 0-10 న. పై. ప్రకారం యివ్వాలనీ కూడా శ్రీ రామయ్య తెల్పారు.

పురపాలకసంఘ అధ్యక్షుడు శ్రీ రామయ్య ప్రతివారం ప్రతి వీధులను స్వయంగా తిరిగి ప్రజలకు కావలసిన అవసరాలను, ఆరోగ్య విషయాలను పరిశీలిస్తున్నందులకు మాజీ వైస్ చైయిర్మెన్ శ్రీ కాసుల చిన్న తిమ్మయ్య హర్షం వెలిబుచ్చారు.

(స్వ. వి.)

పొడుపుపై గేయ రచన పోటీ

శ్రీ భాస్కరరావుకు తెలుగు, ఇంగ్లీషు భాషలలో బహుమతులు

హైదరాబాదు, జూన్ 14

ఆంధ్రప్రదేశ్ జాతీయ పొదవు ఉద్యమసంస్థ తెలుగు,ఉర్దు, ఇంగ్లీషు భాషలలో పొదుపుపై గేయరచన పోటీ నిర్వహించింది. ఈ పోటీ ఫలితాలు దిగువ ఇవ్వబడినాయి. ప్రీమియం ప్రైజ్ బాండ్ల రూపంలో బహుమతులు ఇస్తారు.

తెలుగులో మొదటి బహుమతి రు. 100: "దాచుకోవడం నేర్చుకో" రచన: శ్రీమతి సి. హెచ్. సరోజినీదేవి కేరాఫ్ శ్రీ ఎం. రామమూర్తి, ఎం.ఇ.డి. 3-5 క్వార్టర్సు 1 లింక్ రోడ్డు, ఐ.ఐ.టి. కాంపస్, మద్రాసు-36; రెండవ బహుమతి రు. 50: "పొదుపు చేయర" రచన: శ్రీ చెరుకుమిల్లి భాస్కరరావు, బి.ఎ., బి.ఇ.డి., 1-8-95, చిక్కడపల్లి, హైద్రాబాదు; మూడవ బహుమతి: రు. 25; "పొదుపుగా వాడాలి" రచన: శ్రీ ఎం. వి. శివరామకృష్ణ, అసిస్టెంట్ ఆర్గనైజర్ (ఐ. డి. పి.) ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్, హైద్రాబాదు.

ఇంగ్లీషులో మూడవ బహుమతి: "అవర్ కాజ్" రచన: శ్రీ సి. హెచ్. భాస్కరరావు బి. ఏ., బి. ఇ. డి., 1-8-95, చిక్కడపల్లి, హైద్రాబాదు.

అంతర్జాతీయ మార్కెటులో జర్మన్ పరమాణు పరిశ్రమలపోటీ

బాన్ [డాడ్], జూన్ 14

జర్మన్ పరమాణు పరిశోధనలు అంతర్జాతీయ స్థాయిలో నిలబడివుండటానికి, పరమాణు పరిశ్రమలు అంతర్జాతీయ మార్కెటుతో పోటీచేయటానికి. జర్మన్ పరమాణు శక్తి కమీషన్ వారు ఒక ప్రణాళికను అందజేశారు. ఈ ప్రణాళికను జయప్రదము చేయటానికి 300 కోట్ల జర్మన్ మార్కులు వ్యయమౌతుంది. శాంతి సాధనకు, మానవ కల్యాణానికి పరమాణు శక్తిని వినియోగించే విషయములో ప్రభుత్వానికి సలహాలిచ్చే ఈ కమీషన్ వారు, దేశంలో అధిక విద్యుచ్ఛక్తి ఉత్పత్తికై భారీ యెత్తు పరమాణు శక్తి రియాక్టర్లను నిర్మించేందుకు ప్రజల నుండి ధనాన్ని సేకరించవలసిందిగా సిఫార్సు చేశారు.

[యు. పి. యస్.]

బస్సు రేట్లు పెంపుదలకు కృష్ణా జిల్లా ప్రయాణీకుల సంఘం అసమ్మతి

విజయవాడ, జూన్ 14

కృష్ణా జిల్లా బస్సు ప్రయాణీకుల సంఘం ఇటీవల విజయవాడలో సమావేశమై బస్సు రేట్లు పెంపుదల పట్ల అసమ్మతి తెలుపుతూ ఒక తీర్మానము చేసింది.

ఆంధ్ర హెరాల్డు కేసు:

పరువునష్టం కేసులో శ్రీ తారాపూర్‌వాలా సాక్ష్యం

హైద్రాబాద్, జూన్ 14

ఆంధ్రా హెరాల్డు ఆంగ్ల వారపత్రిక సంపాదకుడు శ్రీ వైద్యుల రమణరావు తన పత్రికలో నిజాం ఆర్థిక సలహాదారు శ్రీ సి. బి. తారాపూర్‌వాలాను గురించి మిక్కిలి పరువునష్టం కలిగించే విషయాలను ప్రచురించినందుకు శ్రీ తారాపూర్‌వాలా కేసు పెట్టారు. నగర 6వ మేజిస్ట్రేట్ శ్రీ ఐ. రామనారాయణరెడ్డి కోర్టులో నిన్న యీకేసులో శ్రీ సి. బి. తారాపూర్‌వాలా యీక్రింది విధముగా సాక్ష్యమిచ్చారు.

(కేసు వివరాలు ఇవి- గత డిసెంబరు 2వ తేదీన వెలువడిన ఆంధ్రా హెరాల్డు సంచికలో పేర్కొన బడ్డ విషయాలు పరువునష్టకరమైనవిగా శ్రీ తారాపూర్‌వాలా తమ అభియోగములో తెలిపారు.)

కింగ్‌కోఠీ అర్థికమంత్రికుడు ఫోర్జరికి నమ్మకద్రోహానికి తారాపూర్‌వాలా పరిస్థితి మొదలైన శీర్షికలు పెద్ద అక్షరాలలో గత డిసెంబరు 2వ తేదీన వెలువడిన ఆంధ్రా హెరాల్డు ఆంగ్ల వారపత్రికలో తారాపూరువాలాఫొటోతోసహా ప్రకటిస్తూతారాపూరువాలాను హైద్రాబాదు ముద్రాగా పేర్కొనటము జరిగింది. ఇవి మిక్కిలి అమానుష విషయాలుతారాపూరువాలను చట్టరీత్యాయెదుర్కొనవలసిన పరిస్థితులనుంచి శ్రీ ముర్రాజీ భాయ్‌కూడా రక్షిస్తారు అని వ్రాసిన పేరాలు కొన్ని 1962డిసెంబరు 2వ తేదీ నాటి ఆంధ్రాహెల్డులో ప్రచురించబడ్డాయి. ఈ పత్రికలో ప్రచురితమైన అరోపణలన్నీ సత్యదూరములని శ్రీ తారాపూరువాలా చెప్పారు. బెల్‌కో షేర్ల వ్యవహారము గురించి పోలీసు దర్యాప్తు జరుగుచున్నదన్నారు. ఆర్థిక సలహాదారు పదవికి రాజీనామా ఇవ్వలేదని, పాకిస్తాన్‌కు వెళ్ళాలని ప్రయత్నించటము లేదని శ్రీ తారాపూరువాలా (తమ సాక్ష్యములో) తెలియ చేశారు. లెక్కలు దాఖలు చేయుమని నైజాం తనను యెప్పుడు ఒత్తిడి చేయలేదని ఇప్పటికి నైజాంకు ఆర్థిక సలహాదారుగాను ట్రస్టు కార్యదర్శిగాను ఉండడమువల్ల నిజాం సర్వీసునుంచి తమను తొలగించనట్లు స్పష్టపడుచున్నదన్నారు. ఇక్కడి లెక్కలను సక్రమముగా వ్రాసివాటిని చార్టర్డు అకౌంటెంట్ చేత తనిఖీ చేయించినందున తాను పాకిస్తాన్‌కు వెళ్ళవలసిన ప్రసక్తి లేదని ఆడిటర్ల రిపోర్టు బోర్డు పరిశీలనకు పంపబడిందన్నారాయన.

నిజాం ధర్మనిధి సంస్థను యేర్పాటు చేసినపుడు దానిలో కీ. శే. నవాబు జయిన్ యార్ జంగ్, శ్రీ వి. పి. మీనన్, శ్రీ షావెక్స్‌లాల్, భక్తారీ నవాబులు, సభ్యులుగా నియమించటం జరిగిందన్నారు. ట్రస్టు సభ్యులుచేసిన నిర్ణయాలను అమలుపరచుటకై తాము ట్రస్టు కార్యదర్శిగా నియమితులైనామని శ్రీ తారాపూర్ వాలా చెబుతూ కోట్లకొలది రూపాయలను మోసముచేసి అపహరించినట్లు తమపై కల్పించబడ్డఆరోపణలు నిరాధారమైనవనిసత్యదూరమైనవిగా శ్రీతారాపూర్‌వాలా పేర్కొన్నారు. ట్రస్టునిధులను తాను ఎప్పుడూ వాడలేదని బోర్డు సభ్యుల నిర్ణయానుసారముగా ఆ నిధి మొత్తాలను వినియోగించటం జరిగిందని దీనిదృష్ట్యా ట్రస్టునిధులలో కోట్ల రూపాయలను అపహరించుటకు అవకాశంలేదన్నారాయన. ట్రస్టుపకటించిన కడపటి నివేధికలో యీ ట్రస్టు 4కోట్ల 90 లక్షల మూలధనంతో ప్రారంభించబడినదని దీని మూలధనమిప్పుడు రూ. 6 కోట్ల 21 లక్షలని ట్రస్టీలు యిప్పటికే ట్రస్టునిధులనుంచిరు. 2 కోట్ల 50 లక్షలు ధర్మకార్యాలకు వినియోగించినప్పటికి పైన పేర్కొనబడ్డ మొత్తం ఇప్పటికి మిగిలి ఉన్నదని ఆయన వివరించారు.

ఈ పరిస్థితులలో పదవినుంచి తారాపూర్‌వాలాను తొలగించినట్లు చేసిన ఆరోపణను నిజాం దృష్టికి తేగా గత డిసెంబరు 15వ తేదీనాటి ప్రకటనలో ఆయన ఖండించారు. ఆతర్వాత శ్రీ తారాపూర్‌వాలా తన న్యాయసలహాదారులతో సంప్రదించినమీదట శ్రీ వైద్యుల రమణారావుకు పరువునష్టం విషయాలు పత్రికలోప్రకటించినందుకు క్షమాపణ యిచ్చుకోవలసిందనికోరుతూ నోటీసుగు పంపారు. కాని నేరస్తుడు (రమణారావు) తన క్షమాపణను పంపకపోగా దీనికి బదులుగా అవమానకరమైన వ్రాతలను వ్రాశారు. ఆయన యీజాబునకళ్ళను రాష్ట్రంలోని 8 మంది అధికారులకు పంపారు.

హైద్రాబాద్ సికింద్రాబాదుల్లో భిక్షుకనిర్మూలనచట్టంఅమలు

హైదరాబాద్, జూన్ 14

ఈ సంవత్సరము అక్టోబరు మొదటితేదీనుండి హైద్రాబాదు సికింద్రాబాదు జంటనగరాలలో భిక్షుకవృత్తినిర్మూలన చట్టాన్ని అమలుపరచుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగుచర్యలు తీసుకొంటున్నది.

హైదరాబాద్ భిక్షుక నిర్మూలనచట్టం పెక్కు సంవత్సరాల క్రితమే అమోదింపబడినా భిక్షుకుల పునరావాసంలో ఆచరణరీత్యాగల ఇబ్బందుల దృష్ట్యా ఇది అమలుపరచబడలేదు. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్‌లోని లాలాగూడా 200 భిక్షుకుల పునరావాసానికై ఒక భిక్షుక గృహాన్ని ఏర్పాటుచేస్తున్నది. సాంఘిక సంక్షేమశాఖ తాను ప్రస్తుతం నడిపే రెండు భిక్షుకగృహాలను కార్పొరేషనుకుభిక్షుకుల పునరావాసానికై ఇవ్వడానికి అంగీకరించినది.

అంతరిక్షంలోకి మరో సోవియట్ రోదసి నౌక విడుదల

మాస్కో, జూన్ 14

పురుషునితో ఒక రోదసి నౌక నేడు అంతరిక్షములోకి వదలబడినదని సోవియట్ వార్తా సంస్థ టాస్ తెల్పుతున్నది. ఈ రోదసి నౌక మాస్కో కాలమానం ప్రకారం పగలు మూడు గంటలకు రోదసిలోకి వదలబడింది.

ఈ రోదసి నౌక పేరు వోస్టాక్ 5 దీనిలో పంపబడిన రోదసి యాత్రికుని పేరు లెఫ్టినెంట్ కల్నల్ బైకోవ్‌స్కి. ఈ రోదసి నౌక కజకిస్తాన్‌లోని బైకోనూరునుండిఅంతరిక్షంలోకి వదలబడినది. ఈ నౌక భూమిచుట్టు ఒకమారు తిరగడానికి 88 నిముషాల నాల్గునెకండ్లు పట్టుతున్నది. ఇది భూమిమీద 181 కిలోమీటర్లు మొదలు 235 కిలోమీటర్ల దూరంలో తిరుగుతున్నది.

సోవియట్ యూనియన్ రోదసిలోకి ఒక స్త్రీని పంపగలదని ఈమధ్య వార్తలు ప్రచారమైనవి,

జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

ఏర్ మెన్ రిక్రూట్ మెంట్

ఇండియన్ ఏర్‌ఫోర్స్ వివిధవృత్తులలో రిక్రూట్ మెంట్ తెరువబడినది

వయస్సు: 17 నుండి 20 సంవత్సరములు (1-7-63 కు 20 సం॥ పూర్తి కాకూడదు.)

విద్యాయోగ్యతలు:- మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష (సాంకేతిక వృత్తుల అభ్యర్థులు, సైన్సు, లెక్కలు తప్పక చదివి యుండవలెను.)

శరీరదార్ఢ్యత:- కనీస ఎత్తు: 5 అ.
,, బరువు: 105 పౌన్లు.
ఛెస్టు: 80" ఊపిరి పీల్చినపుడు 82"

దృష్టి, వినిపించుట మరియు మామూలు ఆరోగ్యం: సాధారణ స్థాయిలో వుండవలెను.

ఎన్నిక:- ఏర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసర్‌చే యివ్వబడిన నిర్ణీతమైన పరీక్షలు ప్యాసగుటనుబట్టి.

పైన పేర్కొనబడిన నిబంధనల తృప్తిపరచు అభ్యర్థులు దిగువ నుదాహరించిన ప్రదేశములలో ఎక్కడైన వాటికి ఎదురుగా చూపిన సమయమునకు ఏర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసర్ సమక్షమునకు హాజరుకావచ్చును.

నిర్ణీతపరీక్షల పూర్తిచేయుటకు అభ్యర్థులు 3 నుండి 4 రోజులు హాజరుకావలెను. అభ్యర్థులు స్వంత పెన్సిళ్ళు కలిగి వుండవలెను.

డాక్యుమెంటరీ ప్రూఫ్:- ఇంటర్‌వ్యూ/ ఎన్నిక సమయంలో అభ్యర్థులు దిగువ నుదాహరించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు కలిగి యుండవలెను.

(ఎ) హైస్కూలు/ కాలేజి డిగ్రీపరచు సర్టిఫికెట్ (మెట్రిక్/ఎస్ ఎస్ సి/ హెచ్ ఎస్ సి/ ఎస్ ఎస్ ఎల్ సి.)
(i) విద్యా యోగ్యతలు:
(ii) పుట్టిన తేది:
(బి) మార్కుల పత్రం: హైస్కూల్ పరీక్షలో ప్యాసయిన ప్రతి సబ్జెక్టులో పొందిన మార్కుల చూచుటకు.
(సి) గెజిటెడ్ ఆఫీసర్ లేక గతంలో చదివిన సంస్థ (ఆరుమాసముల కంటె పూర్వం కానట్టి) ప్రధానోపాధ్యాయుడు/ ప్రిన్సిపాల్‌చే సంతకం చేయబడిన నడవడి సర్టిఫికెట్.
మొదటి రోజు హాజరయిన వారికి మాత్రమే ఎన్నిక పరీక్ష యివ్వబడును.

మెట్రిక్యులేట్లు కానివారు:- 5వ గ్రూప్ వృత్తులలో మాత్రం ఎన్నికకు అర్హులనుబట్టి మెట్రిక్ కానివారికి అర్హించును.

మెడికల్:- వైద్య పరీక్షకు తేది, ప్రదేశం, అభ్యర్థులకు తెల్పబడును.

పరీక్ష:- ఎన్నిక సమయంలోను మరియు వృత్తి కేటాయింపు సమయంలో పరీక్ష వుండును.

పరీక్ష ప్రదేశములు:	సమయం:	తేది
ఏర్‌ఫోర్స్ స్టేషన్: హైదరాబాద్:	09-00 గం॥	17-6-1963
హుల్లి ఎంప్లాయ్ మెంట్ ఎక్చేంజి:	15-00 గం॥	25-6-1963
ఏర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసర్: పూనా:	07-00 గం॥	24-6-1963

DA-1(262)/63

ఏ నోట విన్నా ఒకే మాట—
"అనురాగం" అన్ని విధాలా అద్భుతంగా వుంది!

ఏ చోట విన్నా ఒకే పాట—
"అమ్మా అమ్మా అనే మాటలో ఎంతటి కమ్మదనం వుంది"!!

చూచిన వాళ్ళంతా చెప్పే మాట—
"అనురాగం" వంటి చిత్రం అపూర్వం అపూర్వం!!!

మీరు చూచారా? నేడే చూడండి!

అనురూపా వారి

అనురాగం

దర్శకుడు: రామినీడు సంభాషణలు: ఆత్రేయ

పాటలు:
ఆత్రేయ, మల్లాది, కొసరాజు, నారాయణరెడ్డి

సంగీతం: పెండ్యాల కెమెరా: సి. నాగేశ్వరరావు

నిర్మాతలు:
టి. హనుమంతరావు, డి. సూర్యనారాయణ

సాగర్ (హైద్రాబాద్) & ప్యారడైజ్ (ఎయిర్ కండిషన్డు) (సికింద్రాబాద్)

రోజూ 4ఆటలు: ఉ॥11-0, సా॥ 2-30, 6-0, రాత్రి 9-30 గం॥

లక్ష్మీ టాకీస్- వరంగల్లు
రోజూ 4 ఆటలు

రోజ్ టాకీస్- కరీంనగర్
రోజూ 3 ఆటలు

(S. K. P) —వాణీ రిలీజ్

Edited printed and published by N. Narotham Reddy M. A., for the Golkonda publication Ltd. at Golkonda printing press Hyderabad- (A.P)